

2లో

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 05, సెప్టెంబర్ 2026 16 పేజీలు



యూరియా బుక్ కాదు...

స్టాక్ రాదు..

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త : సాగు పనులు ఊపందుకున్న సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. యూరియా పంపిణీని క్రమబద్ధీ కరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ బుకింగ్ విధానం కొందరు రైతులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన లేని రైతులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో రైతులు వారికి కావాల్సిన యూరియా, ఇతరత్ర వ్యవసాయ సంబంధించిన మందులు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల నుండి గాని, ఫర్టీలైజర్ దుకాణల నుండి కానీ నేరుగా కొనుగోలు చేసేవారు. ఎప్పుడు అవసరం వచ్చిన నేరుగా ఆయా కేంద్రాల నిండి కొనుగోలు చేసే విధానం సులుగా ఉండేది. ఆన్లైన్ విధానం వల్ల ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. యూరియా బస్తాలు సంపాదించడం రైతుకి ఒక పరీక్ష గా మారింది.

- రైతులకు యూరియా కష్టాలు
- బుకింగ్ యాప్‌తో ఆపసోపాలు
- స్టాక్ ఉంటేనే బుకింగ్ ప్రక్రియ
- సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు సులభతర విధానం మేలు

యాప్ కష్టాలు..!

యూరియా బుకింగ్ కోసం రైతు అవస్థలు

కొత్త యాప్‌తో పరేషాన్

సెంట్రలైజ్డ్ యాప్తో అన్నదాతలకు తప్పని ఇబ్బందులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: యూరియా బుకింగ్‌లో ఎదురవుతున్న సమస్యలతో రైతులు సతమతమవుతున్నారు. యూరియా బుక్కింగ్ కోసం తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ డ్ యాప్తో రైతులకు సాంకేతిక సమస్యలు ఎదురవు తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షభావ పరిస్థితులతో సతమవుతున్న రైతులు, బోరుబావుల వద్ద వేసిన వరి పంటకు యూరియా ఎరువు అవసరం కావడంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సెంట్ర లైజుడ్ యాప్లో రైతులకు కావాల్సిన యూరియా బుకింగ్ కావడం లేదు.



2లో

కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు



2లో

హామీల అమలులో ప్రభుత్వం విఫలం
మహిళలను మోసం చేసిన కాంగ్రెస్..

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం : బీఆర్ఎస్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమ లు చేయడంలో పూర్తిగా విఫలమైందని కరీం నగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిం చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్..

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం : బీఆర్ఎస్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట గులాబీ శ్రేణులు, మహిళల ఆధ్వర్యంలో ‘వంటా వార్పు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలతో కలిసి వంటా వార్పు నిర్వహిస్తూ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలు, ఆడబిడ్డల సంక్షేమానికి పెద్దపీట వేశామని పేర్కొన్నారు.

కళ్యాణలక్ష్మీలకు అండగా నిలిచాం

కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాల ద్వారా పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచిందని గంగుల కమలాకర్ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రూ.లక్ష ఆర్థిక సాయం చేయడంతోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆ హామీని మాత్రం అమలు చేయలేదని మండిపడ్డారు. ఆడబిడ్డలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని, విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని ప్రకటించినా వాటి అమలుకు నోచుకోలేదని విమర్శించారు.మహిళలను ఆకట్టుకునేందుకు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ మహిళల పక్షాన నిలిచి పోరాడుతుందని



స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున నిలదీస్తామని చెప్పారు.

కాంగ్రెస్ అంతర్గత వ్యవహారమే..

కొండా సురేఖ బర్తరఫ్ అంశం కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారమని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆ పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలు, ఆరోపణలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ నేతలు అంతర్గత రాజకీయాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.

మరో 825 రోజులే మిగిలాయి : వినోద్‌కుమార్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయ్యాయని, ఇంకా 825 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రివర్గంలో రెండు కుటుంబాలే లబ్ధి పొందుతున్నాయని కొండా సురేఖ స్వయంగా వ్యాఖ్యానించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ప్రభుత్వం ఐదేళ్ల పాటు కొనసాగుతుందన్న నమ్మకం తనకు లేదని వినోద్‌కుమార్ వ్యాఖ్యానించారు. రోజురోజుకూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాలనపై పట్టును కోల్పోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిర్వహిస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాప్ కష్టాలు..!

మొదటిపేజీ తరువాయి

కోనరావుపేట మండలంలో ప్రతి గ్రామంలో యాప్ కష్టాలు రైతులకు తప్పడం లేదు. యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు ప్రచారం చేస్తున్నప్పటికీ, తీరా లాగిన్ అయ్యే రెండు సెకండ్లలోనే నో స్టాక్ చూపించడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. ఉదయం నుంచి రైతులు యూరియాను బుక్ చేసేందుకు ఎంత ప్రయత్నం చేసినా, పదేపదే సాంకేతిక స మస్యలు ఎదురవుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసిన పంటలకు యూరియా అత్యవసరం ఉండగా,మరో వైపు యాప్లో యూరియా బుక్కింగ్ వ్యవస్థ సరిగా పని చేయ కపోవడంతో రైతులు చేతుల్లో గంటలతరబడి పోన్లో యూరియా బుక్కింగ్ కోసం నిరీక్షణ చేస్తుండడంపై మండి పడ్డారు. యాప్లో లాగిన్ అయిన కూడా తమకు అందుబాటులో ఉన్న ఎరువు స్టాక్ కనిపించ డం లేదని రైతులు పేర్కొన్నారు. సర్వార్ సమస్య కారణంగా బుక్కింగ్ అవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోరతను పరిష్కరిం చాల్సిన ప్రభుత్వం, బుక్కింగ్ యాప్తో సంక్లిష్టం చేసిందని రైతులు ఆరోపించా రు. యాప్ పని చేయకపోవడంతో పంటలకు అవసరమైన యూరియాను ఎక్కడి నుంచి తెచ్చుకోవాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు. రైతులకు కావాల్సిన యూరి యాను తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకొకపోతే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నా రు. శనివారం రైతు వేదిక ల్లో పంపిణీ చేసే బస్తాలను అడ్డుకుంటామని రైతులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

తరలివచ్చిన భక్తజనం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: ముక్కోటి దేవత మూర్తుల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట పట్టణంలోని ఆలయాలలో నిత్యం సంవత్సరం పొడవున ఏదో ఒక ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరుగుతూనే ఉంటాయి. అందులో భాగంగానే శుక్రవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా పట్టణంలో గత 50 వసంతాలుగా భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ భగవద్గీత జ్ఞాన మందిర్ ఆలయంలో, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఉన్న కృష్ణ పరమాత్ముని ఆలయంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ఆబాది జమ్మికుంటలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో, వావిలాల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎక్కడ చూసిన కృష్ణ పరమాత్ముని

ఆలయాలలో భక్తులు ముఖ్యంగా మహిళలు భగవద్గీత పుస్తకాలను చేత పట్టుకుని పూజ సామాగ్రితో ఆలయాలను చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భగవద్గీత మందిరంలో గత రెండు రోజులుగా కృష్ణ పరామ త్మునికి శ్రీ వాసుదేవా హోమం, శ్రీ సుదర్శన నారసింహ హోమం, ప్రత్యేకంగా శుక్రవారం తిరుప్పావడ సేవ, వసంతోత్సవంతో పాటు 108 కలశాలతో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలోని గోశాలలో ప్రత్యేకంగా ప్రతిష్టించిన శ్రీ కృష్ణభగవానుడి విగ్రహానికి ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, మనోహర్ గురుస్వామి, పురం వైకుంఠం, రాజశేఖర్, మురికి కొండయ్య, ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, ప్రేమ్ శర్మ, డింగరి హరికృష్ణమాచార్యులు, వేణుగోపాలచార్యులు వేదమంత్రాలు చదువుతుండగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయాలలో శ్రీకృష్ణుని మూల మూర్తులకు సప్తవర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించారు. ఆశేశంగా తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, సామాల ప్రతాప్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఎదులాపూరం అశోక్, బొంగోని సదానందం, అదువాల శ్రీధర్, పసునూటి మురళి, గంగారపు శ్రీనివాస్, జి ప్రభాకర్ రావులతో పాటు ఆయా ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన.. ఉట్టికొట్టే సంబరాలు..

శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్‌లో ఆనావాయితీగా ప్రతియేట యాదవ సంఘం (గొల్ల కులస్తులు) ఆధ్వర్యంలో వైభవంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తుల హర్షధ్వనాల మధ్య సుమారు రెండు గంటల పాటు జరిగే ఉట్టి పండుగ సంబరాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఆకాశపు అంచున ఏర్పాటు చేసిన వెన్నతో కుండ నింపి, కట్టిన ఉట్టిని ఆసక్తి గల వారు స్తంబాన్ని పట్టి పైకి ఎక్కుతూ, నేలజారిపడే దృశ్యాలు చూపరులను ఎంతో ఉత్కంఠకు గురిచేస్తాయి. ఈ ఉట్టి సంబరాలు అటు వెంకటేశ్వర స్వామి ఆలయంలోను, వావిలాల వేణుగోపాల స్వామి ఆలయంలోను కన్నుల పండు గగా నిర్వహిస్తారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మికుంట పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేసారు. సుమారు 4గంటల పాటు గాంధీచౌక్ వద్ద నాలుగు ప్రధాన రహదారులను మూసిఉంచారు. అనేక ప్రాంతాల నుండి ఉట్టికొట్టడానికి యాదవ సంఘాల యువకులు, బయటి వారు పోటీపడ్డ దృశ్యాలు భక్తులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయి. జమ్మికుంట గీతా మందిర్ ఆలయానికి శుక్రవారం సాయంత్రం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.



స్టాక్ రాదు... బుక్ కాదు...

రైతులకు యూరియా కష్టాలు

బుకింగ్ యాప్‌తో ఆపసోపాలు

స్టాక్ ఉంటేనే బుకింగ్ ప్రక్రియ

సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు సులభతర విధానం మేలు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త : సాగు పనులు ఊపందుకున్న సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. యూరియా పంపిణీని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ బుకింగ్ విధానం కొందరు రైతులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన లేని రైతులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు.

రైతులకు యూరియా కష్టాలు....

గతంలో రైతులు వారికి కావాల్సిన యూరియా, ఇతరత్ర వ్యవసాయ సంబంధించిన మందులు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల నుండి గాని, ఫర్టిలైజర్ దుకాణల నుండి కానీ నేరుగా కొనుగోలు చేసేవారు. ఎప్పుడు అవసరం వచ్చిన నేరుగా ఆయా కేంద్రాల నిండి కొనుగోలు చేసే విధానం సులుగా ఉండేది. ఆన్లైన్ విధానం వల్ల ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. యూరియా బస్తాలు సంపాదించడం రైతుకి ఒక పరీక్ష గా మారింది.

బుకింగ్ యాప్‌తో ఆపసోపాలు...

యాప్ డౌన్‌లోడ్ చేయడం, రిజిస్ట్రేషన్, ఆధార్, పట్టాదారు పాస్‌బుక్ వివరాలు నమోదు చేయడం, ఓటీపీ పొందడం వంటి ప్రక్రియలు కొంతమంది రైతులకు కష్టంగా మారుతున్నాయి. రైతులు స్మార్ట్‌ఫోన్ లేకపోవడం, యాప్ వినియోగం తెలియకపోవడం, ఓటీపీ ఆలస్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇదంతా ఒకేత్తయితే, సర్వర్ సమస్య మరొక ఎత్తు.

స్టాక్ ఉంటేనే బుకింగ్ ప్రక్రియ...

యూరియా కొనుగోలు కేంద్రాలలో స్టాక్ ఉంటే తప్ప బుకింగ్ చేసుకునే అవకాశం లేకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వల వివరాలు కనిపించవు. కానీ స్టాక్ ఉన్నప్పుడే మాత్రమే రైతులు బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. తమకు అత్యవసరంగా యూరియా అవసరమైన సమయంలో యాప్‌లో స్టాక్ కనిపించకపోతే బుకింగ్ చేసుకోలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. స్టాక్ ఎప్పుడు వస్తుందో తెలియక పదేపదే యాప్‌ను పరిశీలించాల్సి వస్తోందని రైతుల వారి కుటుంబ సభ్యులు రాబోతున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు...

సాంకేతిక పరిజ్ఞానం, చదువు తక్కువగా ఉన్న రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవడానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇంట్లో పిల్లలు లేదా ఇతరులు అందుబాటులో లేకపోతే బుకింగ్ చేయడం మరింత కష్టమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు కూడా తోడైతే పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. యాప్‌ను వినియోగించలేని రైతుల కోసం ప్రభుత్వం మీ సేవా కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. రైతులు మీ సేవా కేంద్రానికి వెళ్లి ఆపరేటర్ సహాయంతో బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. కానీ వ్యవసాయ పనులను వదిలి మీ సేవ కేంద్రాల దగ్గర రైతులు పాడిగాపులు కాయడం కూడా ఇబ్బందిగా ఉంది.

సులభతర విధానం మేలు...



యూరియా పంపిణీలో పారదర్శకత, అక్రమాల నియంత్రణ కోసం సాంకేతిక విధానాలను తీసుకు రావడం మంచిదేనని, అయితే ఆ విధానం రైతులకు భారంగా మారకూ డదని అన్నదాతలు అంటున్నారు. యాప్‌లో స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు కచ్చితంగా అప్‌డేట్ చేయడంతో పాటు, స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు గ్రామస్థాయిలో ప్రత్యామ్నాయ బుకింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. యాప్ రైతుకు సౌకర్యంగా ఉండాలి కానీ యూరియా పొందేందుకు మరో అడ్డంకిగా మారకూడదని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల కోసం కృషి చేస్తా

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ప్రసాదరావు అధ్యక్షతన గురువందన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యా వ్యవస్థకు విశిష్ట సేవలందించిన 85 మంది ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల విద్యాధికారులను జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, డీఈవో కె. రాము చేతుల మీదుగా సన్మానించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ , డీఏ ల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.డీఈవో కె. రాము మాట్లాడుతూ... చదువుతో పాటు విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు ఉపాధ్యాయులు పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించాలని కోరారు.తపస్ రాష్ట్ర అధ్యక్షులు ఓడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో ప్రభుత్వం సానుకూల



దృక్పథంతో ముందుకు సాగాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ మాట్లాడుతూ... మార్కులు, ర్యాంకుల కోసం కాకుండా సమాజం పట్ల బాధ్యత కలిగించే విద్యను అందించాలని కోరారు.ప్రధాన వక్త అప్పల ప్రసాద్ మాట్లాడుతూ... 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థుల్లో జాతీయ భావజాలాన్ని పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వీరమల్ల వెంకటరమణారావు, బోనగిరి దేవయ్య, మల్లాల్ రావు, అందె శివప్రసాద్, చెరుకు మహేశ్వర్ శర్మ, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, వివిధ మండల విద్యాధికారులు , జిల్లా బాధ్యులు నాగమల్ల రమేష్, కొండూరి రజినీకాంత్, శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొలిచాల రవీందర్, అశోక్ రావు, గడ్డం మైపాల్ రెడ్డి, సత్యనారాయణరావు, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం వేళ భక్తిపారవశ్యంలో పురాణి పేట

శివాంజనేయ ఆలయంలో మహిళల

కుంకుమ పూజ, లలితా సహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని పురానిపేట శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం

శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తిభావంతో పులకించింది. ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారి కరుణ కోసం సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తిగీతాలాపనల మధ్య భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు కొత్త ప్రతాప్ మాట్లాడుతూ, శ్రావణ మాసంలో అమ్మవారిని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, కుంకుమ పూజ ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులందరి సహకారం అవసరమని కోరారు.నల్మాస్ గంగాధర్ మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో ఈ పూజలను మరింత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొయ్యడ రమేష్, అవారి కైలాసం, ఉప్పగండ్ల రవీందర్, బట్టు సుజాత, చెట్ల జానకి, శ్రీదేవి, ఆలయ అర్చకుడు మామిడి రాము పాల్గొన్నారు.

కూతురు శవయాత్రలోనే తల్లికి గుండెపోటు

– కరీంనగర్‌లో ఘోర విషాదం



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త :కరీంనగర్ రూరల్ మండలం దురిశేడు గ్రామంలో ఒకే రోజు తల్లి, కూతురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. గుండెలను పిండేసే ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.దురిశేడు గ్రామానికి చెందిన శ్రీవిద్య అనే యువతి శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.కంటికి రెప్పలా చూసుకున్న కూతురు ఆకస్మికంగా ఆత్మహత్య చేసుకోవడంతో ఆమె తల్లి బిల్లా సవిత (65), తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఉదయం నుంచి సవిత రోదిస్తూనే ఉంది.సాయంత్రం శ్రీవిద్య మృతదేహాన్ని అంత్యక్రియల కోసం తరలిస్తున్న సమయంలో, కూతురి వియోగాన్ని తట్టుకోలేక సవిత ఒక్కసారిగా గుండెనొప్పితో కుప్పకూలిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు సవిత అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు ధృవీకరించారు.ఒకే కుటుంబంలో తల్లి, కూతురు కొన్ని గంటల వ్యవధిలోనే మరణించడంతో ఆ కుటుంబంలో నిశ్శబ్దం అలుముకుంది. ఈ ఘటనతో దురిశేడు గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ దారుణ ఘటనపై కరీంనగర్ రూరల్ ఇన్ స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

చిగురుమామిడి మండల మాజీ జడ్పీటీసీ మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండల తాజా మాజీ జడ్పీటీసీ, చిగురుమామిడి గ్రామ మాజీ సర్పంచ్ గీకురు రవీందర్ బుధవారం అనారోగ్యంతో బాధ పడుతూ కన్ను మూశారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య కూడా గత రెండు సంవత్సరాల క్రితం మరణించడంతో నేడు పిల్లలు అనాథలుగా మారారు. గీకురు రవీందర్ రెండు పర్యాయములు చిగురు మామిడి సర్పంచ్‌గా, మండల జడ్పీటీసీ గా, బీసీ సంక్షేమ జిల్లా నేతగా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధిగా సేవలు అందించిన వీరికి మండలం లో చక్కటి పేరు ఉన్నది.



వీరి మరణం పట్ల అభిమానులు, ప్రజలు, బంధువులు, స్నేహితులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అశ్రునాయనాల మధ్య అంత్యక్రియలు బుధవారం సాయంత్రం ముగిశాయి. ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి ప్రజా సేవకై రాజకీయాల్లోకి వచ్చి ఎన్నో అభివృద్ధి పనులు, అక్షర ఫౌండేషన్ ఏర్పాటు చేసి విద్యా సేవలు అందించిన ఘనత వీరికి దక్కుతుంది. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎంతో మందిలో పోరాట స్ఫూర్తిని నింపిన గీకురు రవీందర్ ప్రజల మదిలో చెరగని ముద్ర వేశారు.

జంగిలి మహేందర్‌కు న్యాయం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

పోలీసుల కుట్రపూరిత తప్పుడు కేసుల నుంచి తనకు ఎట్టకేలకు పూర్తి స్థాయి న్యాయం దక్కిందని కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన జంగిలి మహేందర్ తెలిపారు. కేసు నేపథ్యం:2017లో గంగాధర పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన నాటి ఎస్ఐ స్వరూప్ రాజ్, ప్రైవేట్ డ్రైవర్ పొన్నాల శంకర్, కానిస్టేబుల్ సుందరగిరి శ్రీనివాస్ కలిసి మహేందర్‌పై కుట్ర పన్నారు. మహేందర్ తన సోదరి వివాహ రిసెప్షన్‌కు వెళ్లకుండా అడ్డుకొని, స్టేషన్‌లో ఉంచి కొట్టి, విధులకు ఆటంకం కలిగించారనే నెపంతో తప్పుడు కేసు నమోదు చేశారు.

కోర్టు తీర్పులు అప్పీల్ డిస్మిస్:

మొదటి తీర్పు: పోలీసుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేకపోవడంతో గతేడాది మే నెలలో కరీంనగర్ న్యాయస్థానం (సీసీ 967/22) మహేందర్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పునిచ్చింది.అప్పీల్ ఖారీజు: ఈ తీర్పుపై పోలీసులు దురుద్దేశంతో జిల్లా కోర్టులో వేసిన అప్పీల్ (అప్పీల్ 15/25)ను కూడా న్యాయస్థానం కొట్టివేసి ఆయనను నిర్దోషిగా ముక్తకంఠంతో స్థిరీకరించింది. దీనికి సంబంధించిన జడ్జిమెంట్ కాపీని గురువారం అందుకున్నట్లు ఆయన వెల్లడించారు. తనపై తప్పుడు కేసు పెట్టడం వల్ల తీవ్ర ఆర్థిక నష్టం, సామాజిక అవమానం, కుటుంబంలో ఒత్తిడి ఎదుర్కొన్నానని మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఎస్ఐ స్వరూప్ రాజ్ సహకరించిన సిబ్బందిపై ప్రైవేటు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు (సీసీ 1118/22) ప్రస్తుతం కరీంనగర్ కోర్టులో పెండింగ్‌లో ఉందని, దాంట్లోనూ తప్పక విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వ్యవస్థలో పారదర్శకతకు డిమాండ్:సామాన్యులపై ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయించడం ఆపాలని, పోలీసు వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత పెరగాలని మహేందర్ డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు నమోదు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేరాలు-దారుణాలు

ముత్తారంలో విషాద ఘటన

కాల్వలో తేలిన యువకుడి శవం

మందమర్రికి చెందిన సాయిరాం గుర్తింపు



ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలో ఓ విషాద ఘటన వెలుగు చూసింది. మండల పరిధిలోని కేశనపల్లి గ్రామ సమీపంలో గల కెనాల్ కాల్వలో శుక్రవారం ఓ యువకుడి మృతదేహం గుర్తించారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన బండ సాయిరాం (21)గా మృతుడిని ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్ నిర్ధారించారు. పోలీసుల కథనం, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. సాయిరాం మూడు రోజుల క్రితం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. అక్కడి నుంచి తన బైక్‌పై ఖమ్మంపల్లిలోని మరో బంధువు ఇంటికి వెళ్లేందుకు ప్రయాణమయ్యాడు. ఈ ప్రయాణంలో భాగంగా కేశనపల్లి గ్రామ శివారులోని కెనాల్ కాల్వలో అనుకోకుండా పడిపోయి గల్లంతై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేశనపల్లి గ్రామ సమీపంలోని కెనాల్ కాల్వ వద్దకు శుక్రవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన కూలీలకు కంపు కొట్టడంతో దగ్గరికి వెళ్లి చూడగా మృతదేహం నీటిపై తేలుతూ కనిపించింది. దీంతో వారు వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఈ మేరకు ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్ తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడిని బండ సాయిరాంగా గుర్తించి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం ఉదయం కరీంనగర్ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెట్రోలింగ్ సమయంలో దుర్శేడు వైపు నుంచి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేయగా, చేగుర్తి ఇసుక వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కరీంనగర్‌లో అధిక ధరకు విక్రయిం చేందుకు తరలిస్తున్నట్లు తేలింది. దీంతో పోలీసులు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు.అక్రమ రవాణాకు పాల్పడిన డ్రైవర్లతో పాటు ట్రాక్టర్ యజమానులు ఎగురుల వెంకటేశం, గన్ను మణిదీప్, భూతం మధుపై కేసులు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందితులను తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేస్తామని, పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తే షీట్ ఓపెన్ చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మానసిక అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



మానసిక, ఆరోగ్య సమస్యలతో బాధప డుతున్న చీలుపల్లి శ్రీవిద్య (36) అనే గృహిణి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుర్శేడ్ గ్రామంలో శుక్రవారం చోటుచేసు కుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీవిద్యకు పదేళ్ల క్రితం జగిత్యాలకు చెందిన తిరుపతితో వివాహ మైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. భర్త ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటుండగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీవిద్య ఉదయం ఇంట్లోని బాత్రూంలో చీరతో ఉరేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని మృతురాలి తల్లి జిల్లా సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపు తున్నట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

పేకాట ఆడుతున్న ఐదుగురి పట్టివేత

చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో శుక్రవారం పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరం పై దాడి చేయగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు.సదరు ఐదుగురు వ్యక్తుల వద్ద నుండి నుండి 1300 రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నవాబుపేట లో పలుమార్లు పేకాట స్థావరాలపై దాడి చేసి కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పేకాట లో పట్టుబడిన ఎంతటి వారినైనా వదిలి పెట్టే ప్రసక్తి లేదని, చట్ట పర చర్యలు తప్పవని ఎస్సై అన్నారు.

వెయ్యి రోజుల విజయోత్సవ సంబరాలు : బిఆర్ఎస్ పార్టీ పై నిరసనలు

కథలాపూర్(ప్రభాతవార్త),



కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్, భీమారం, మేడిపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల విజయవంత పరిపాలనపై ప్రజా నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబర కార్యక్రమం నిర్వహించారు, కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్,భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ రెడ్డి,మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్,రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తోట్ల అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దిగ్విజయవంతంగా వేయిరోజుల సుపరిపాలనను ప్రజలకు అందిస్తున్న సందర్భంగా ప్రజా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు ఏకధాటిలో రెండు లక్షల రుణమాపి, అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు, జాబ్ నోటిఫికేషన్స్ ఇచ్చి 67 వేల పై చిలుకు ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు అందించడం జరిగిందని, హైదరాబాద్ వంటి మహానగరాలలో బిఆర్ఎస్ వంటి భూకబ్జా దారులు చేసినటువంటి చెరువు భూ అక్రమణాలను తొలగిస్తూ చెరువులను పునరుద్దారించడం జరిగిందని, అలాగే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ పేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును అందిస్తున్న విషయాలను గుర్తుకు చేశారు. అప్పుడు కూడు,గుడ్డ, మఖాన్,అని చెప్పిన ఇందిరా గాంధీ బాట ల్లోనే నడుస్తూ అప్పుడైనా, ఇప్పుడైనా, పేదలకు సొంతింటి కలను నిజం చేస్తూ, ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ నే,ఆరోగ్యశ్రీ వంటి పథకాన్ని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచిన ఘనత ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సన్నబియ్యం తినాలనే కలను నిజం చేస్తూ ప్రభుత్వం సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని, ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ అనేక రహదారులకు తండాలను, గ్రామాలతో అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు,కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలల వరప్రదాయిని కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ 90 శాతం పూర్తికా వచ్చిందని మిగతా పది శాతం పూర్తిచేస్తే ఈ మూడు మండ లాలకు నీటి వనరులు పెరిగి రైతులకు, ప్రజలకు త్రాగు, సాగునీరు అందుతుందన్నారు, కలిగోట సూరమ్మ ప్రాజెక్టుకు బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో కనీసం తట్టెడు మన్ను తీసిన పాపాన పోలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు , నిన్నటి రోజున బిఆర్ఎస్ వారు సిగ్గు లేకుండా కాంగ్రెస్ వైఫల్యాలు దొంగ హామీలు అంటూ నిరసన కార్యక్రమం పేరుతో కార్యక్రమాలు చేయడం నిజంగా సిగ్గుచేటని ఆ ధర్నాలో ఉన్న 90 శాతం మంది కాంగ్రెస్ ఇస్తున్నటువంటి ఈ పథకాలు పొందుతున్న వారేనని గుర్తుకు చేశారు,కాంగ్రెస్ అందిస్తున్న పథకాలను ఒకవైపు పొందుతూనే మరోవైపు విమర్శించడం నిజంగా కేవలం బిఆర్ఎస్ వంటి నీచ రాజకీయ నాయకులకు మాత్రమే చెందుతుం దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్మలో కథలాపూర్ భీమారం,మేడిపల్లి మండలాల మార్కెట్ చైర్మన్ లు వైస్ చైర్మన్లు మండలాల ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా శాఖలలో వివిధ స్థాయిలలో హోదాలు కలిగిన ప్రజా తాజా మాజీ నాయకు లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బిఆర్ఎస్ వైఫల్యాలను విజయ వంతంగా ఎండగట్టారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణలు, అభిషేకార్చ నలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని శ్రీకృష్ణ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపా రు. అలాగే శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో పట్ట ణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి,శ్రీ అష్టలక్ష్మి ఆలయం, త్రిశక్తి మాతాలయంలో మహిళలు పెద్దఎత్తున దర్శించుకుని ఒడిబియ్యం సమర్పించుకున్నారు.పట్టణంలోని పద్మశాలి కళ్యాణ భవనంతో పాటు పట్టణంలోని పలు ఏరియాలో ఏర్పాటు చేసిన ఉట్టిలను బిజెపి, ఏబీవీపీ ఆధ్వర్యంలో పగలగొట్టారు.ఈకార్యక్రమంలో పలు ఆలయాల నిర్వాహకులు బిజెపి,ఏబివీపీ,బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన మామిడిపల్లి విజయ్ మేనకోడలు వివాహం శుక్రవారం కావేరి గార్డెన్లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


అమ్మలగన్న.. అమ్మ.. ఆది పరాశక్తి..శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి ఆలయానికి పొటెత్తిన భక్తులు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



సృష్టికి మూలం అమ్మ.. అందులో అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల ములపుటమ్మ, శ్రీ లలిత త్రిపుర సందరిదేవి పీఠం (ఆలయానికి) శ్రావణ మాస నాల్గోవ శుక్రవారం శ్రీకృష్ణ జన్మష్టామి పర్వదినం కావడంతో అమ్మవారికి విశేషంగా ఆలంకరణలు చేసారు. అష్టమి చంద్రవిభ్రజ దళికస్తాల శోభిత అమ్మవారి లలాటం,అష్టమినాటి చంద్రబింబం వలే తలపై ప్రజావైడుర్యాలతో పొదిగిన చంద్రవంక కిరీటాన్ని ఆలంకరించారు.నాలుగు మండలాల మహిళ భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకోవడానికి పొటెత్తిన సంఘటన హుజురాబాద్ మండలం శాలపల్లి-ఇందిరానగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని హుజురాబాద్-జమ్మికుంట ప్రధాన రహదారిపై భక్తజనం కొలాహాలం సృష్టించారు.ఈ అమ్మవారిని నమ్ముకున్న భక్తులకు కొరిన కొర్కెలు త్వరితగతిన తీరుతుండడంతో ఆనోట.. ఈనోట.. కరీంనగర్ జిల్లాలోనే పాకిపోయింది.శ్రావణమాసం శుక్ర, ఆది, మంగళ వారాల్లో మహిళ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి ఆలయంలో ప్రతినిత్యం ప్రత్యేక అభిషేకాలతో పాటు సాయంకాల వేళలో ప్రదోశకాల సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడానికి భక్తులు తరలివస్తు న్నారు. కోర్కెలు తీరిన భక్తులు ప్రతి వారం అమ్మవారికి సప్త వర్ణాల పుష్పాలతో ప్రత్యేక ఆలంకరణలు గావించడం నవవిధ అభిషేకాలు నిర్వహించడం, మహాకుంకుమార్చనలు నిర్వహించడం అన్నదానాలు చేయడం ఈ ఆలయంలో అనావాయితీగా మారిపోయింది. శుక్రవారం ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుండి 9గంటల వరకు భక్తులతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది.ఆలయ పూజారులు రేవూరి శ్రీవాణి, కళ్యాణ రామ్ శర్మలు భక్తులచేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం శ్రీ మాత్రేనమ:.. అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారిమోగి పోయింది. జమ్మికుంట పట్టణ భక్తజనంతో పరిసర మండలాల, గ్రామాల భక్తులు అమ్మవారికి శ్రావణమాస ప్రత్యేక పూజల కోస, దీప, దూప, నైవేద్యాల కోసం, నూనె, పసుపుకుంకుమలు, నూతన వస్త్రాలు నైవేద్యాలు సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కోరుట్ల వార్త



బిజెపి మహిళ నాయకురాలిని పరమర్శించిన డాక్టర్ అనూప్ రావు దంపతులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ బిజెపి కార్యదర్శి చేట్టిపల్లి ఓం ప్రకాష్ సతీమణి, భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మమత జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర మహిళ విభాగ చైర్ పర్సన్ డాక్టర్ స్వీతీ అనూప్ రావు పరామర్శించి, అనంతరం అక్కడి వైద్య సిబ్బందితో వారి యోగక్షేమాలు తెలుసుకొని మమత పలు జాగ్రత్తలు సూచనలు ఇచ్చి, వారి కుటుం బానికి ధైర్యం చెప్పారు. ఆమె వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్‌రావు,జగిత్యాల జిల్లా బిజెపికార్యదర్శి సుదవేని మహేష్ లున్నారు.

అలరించినరామకృష్ణ డిగ్రీ పీజీ, కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని పీబీ గార్డెన్స్ లో రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు కలిసి ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలు నిరోహా 2026 నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో అందరూ గర్వపడేలా చదువుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యారు లు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గాడి పెళ్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ,కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం ఏ బారీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్వేత, రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, ఉపన్యాసక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా నూనావత్ రాజు ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త :



జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా నూనావత్ రాజు ఎంపికయ్యారు.కోరుట్ల పట్టణంలోని ఎస్ఆర్ఎస్పీ క్యాంప్ గడి, కల్లూరు రోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నూనావత్ రాజు విద్యార్థుల సంఖ్య పెంపు, పాఠశాల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడం కోసం విశేష కృషి చేశారు. ఆయన కృషి ఫలితంగా పాఠశాలలో ప్రస్తుతం 365 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారు.ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులు, ప్రజల్లో నమ్మకం పెంపొందించడం,విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు చేసిన కృషిని గుర్తించిన జిల్లా విద్యాశాఖ నునావత్ రాజును జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు రాజు కు అభినందనలు తెలిపారు.

జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకున్న నునావత్ రాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జగిత్యాల జిల్లా శాఖ వ్యాసపూర్ణిమ, గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించాల్సిన గురువందనం కార్యక్రమం గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపెల్లి ప్రసాద్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా స్థాయి లోగల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేసి మెమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. కోరుట్ల గడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపు, నాణ్యమైన విద్య అందించడం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేస్తున్న విశేష కృషికి దృష్టిలో పెట్టుకుని జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు లుగా ఎంపిక చేసి ఎమ్మెల్యే, డా . సంజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము తపస్ రాష్ట్ర అధ్యక్షులు,వి. రాజశేఖర్ ,జిల్లా శాఖల అధ్యక్ష బోయినపల్లి ప్రసాద్ గారు,ప్రధాన కార్యదర్శి రాజేశం,మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేసి, మెమెంటో, ప్రశంసా పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూనావత్ రాజు మాట్లాడుతూ నిబద్ధతతో పని చేసుకుంటూ పోతే తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని, అవార్డులు మరింత బాధ్యతను, క్రమశిక్షణ ను మెలగాలనే సందేశాన్ని ఇస్తాయని అన్నారు. ఈ అవార్డు కు ఎంపిక చేసి ప్రదానం చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

జూలపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు నిరసన

కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలులో
వైఫల్యాన్ని ఎండగట్టేందుకే నిరసన

జూలపల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో వంటా వార్పు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో వంటా వార్పును ప్రజల హక్కుల కోసం పోరాట ఆయుధంగా ఉపయోగించామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకు మరోసారి రోడ్లపై వంటా వార్పు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.మహిళలకు నెలకు రూ.2,500/ ఆర్థిక సాయం,కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం,రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా,నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన వంటి హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేవారని,ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల కొరతతో వర్షాలకు ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా ప్రతిపక్షాలపై కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే బీఆర్ఎస్ పార్టీ పోరుబాట పట్టిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి తమ్మడవేన మల్లేశం,మాజీ ఎంపీపీ వీసారపు వెంకటేశం,ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్,వైస్ చైర్మన్ లోక రవీందర్ రెడ్డి,పొట్టాల మల్లేశం,జూలపల్లిమండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,లాల్ మహ్మద్, పొలగాని సతీష్,పూరెల్ల గంగయ్య,కత్తెర్ల రాయమల్లు,లక్కాకుల శ్రీనివాస్,కత్తెర్ల శ్రీనివాస్,మెండ మల్లేశం,సంకెండ్ల లక్ష్మణ్,మద్దెల నరేష్, బండి రాజిరెడ్డి,పెద్దపల్లి రాజేందర్,మేర శ్రీను,కోడూరి మహేష్,కల్లెపల్లి లింగయ్య,మల్లెత్తుల కనుకయ్య,మద్దెల స్వామి,బాలకృష్ణ, నాడెం శ్రీధర్,గుమ్మడి రాజిరెడ్డి,లంకస్వామి,సతీష్,అన్వర్,అబ్బుమియా తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాంస్కృతిక శోభతో వైభవంగా
గాయత్రి విద్యానికేతన్‌లో జన్మాష్టమి వేడుకలు

ప్రత్యేక వేషధారణలతో అలరించిన విద్యార్థిని విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శుక్రవారం వేడుకలను అత్యంత వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో రెండొందలకు పైగా విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వాములై శ్రీకృష్ణుడు, గోపికల రూపాలతో విజువల్ ట్రీట్ ఇచ్చారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ చేతుల మీదుగా శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాల సమర్పించి కార్యక్రమం ప్రారంభమైంది. ఆ తర్వాత కరస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మ విశిష్టత, కృష్ణ తత్వం గురించి చెబుతూ ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి గొప్ప విలువలను వివరించారు. ఈ వేడుకల్లో ఆరు, ఏడు, రెండో తరగతి విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే మొదటి తరగతి విద్యార్థి డి. సాయి శ్రీమాన్ జగన్నాథ స్వామి వేషధారణలో అందరి ప్రశంసలను అందుకున్నాడు. విద్యార్థుల కేరింతలు, ఉత్సాహంతో ఈ వేడుకలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో కొనసాగాయి. ఇలాంటి వేడుకల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు, శ్రీకృష్ణుని జీవిత సత్యాలు, బోధనలు పిల్లలకు చేరువ అవుతాయని, మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని తల్లిదండ్రులు అభిలషించారు.

నిరంతరం పారిశుద్ధ్య నివారణ పనులు

-మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త :



మంథని మున్సిపాలిటీ పరిధిలో నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహిస్తామని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ 10, 11వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్ గార్లతో కలిసి వార్డులో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వార్డులో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మురుగు కాలువలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించి, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయడంతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

అరుదైన రక్త వ్యాధితో బాధపడుతున్న గర్భిణికి ప్రాణదానం

-తల్లి, బిడ్డను కాపాడిన యశోద సోమాజిగూడ వైద్యులు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



టీటీపీ అనే అరుదైన రక్త వ్యాధితో బాధపడుతున్న ఐదు నెలల గర్భిణికి యశోద సోమాజిగూడ వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి తల్లి, బిడ్డను కాపాడినట్లు హేమటాలజీ విభాగం డాక్టర్ విక్రమ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో హేమటాలజీ విభాగం డాక్టర్ విక్రమ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూనిజామాబాద్‌కు చెందిన గర్భిణి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆమె ప్లేట్‌లెట్ల సంఖ్య 10 వేలకు, హిమోగ్లోబిన్ 5.5 గ్రాములకు పడిపోయింది. పరీక్షల అనంతరం ఆమెకు టీటీపీ ఉన్నట్లు నిర్ధారించారు.టీటీపీలో చిన్న రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడి ప్లేట్‌లెట్లు తగ్గుతాయి. దీంతో మూత్రపిండాలు, గుండె వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అత్యవసర చికిత్సతో రోగి కోలుకుని, ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. యశోద సోమాజిగూడలో అరుదైన రక్త వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు ఆధునిక సదుపాయాలతో పాటు ప్లాస్మా ఎక్స్చేంజ్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ 2026
అవార్డుకు ఎంపికైన మహిపాల్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గుట్రాజ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎ. మహిపాల్ 2026 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యార్థుల విద్యా ప్రగతి కోసం నిరంతరం శ్రమిస్తూ,బోధనలో నిబద్ధత చూపుతున్న ఆయన సేవలను గుర్తించి విద్యాశాఖ ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని సేవలందించి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు.

ఎరువుల బుకింగ్ ఇక ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లోనే

ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్న రైతులకే అవకాశం:ఏఓ పి. జ్యోతి



కొడిమ్యాల, ప్రభాతవార్త: రైతులు యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ తదితర అన్ని రకాల ఎరువులను ఇకపై కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎఫ్ఎఫ్ఎస్ సెంట్రల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి సూచించారు. ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో భూమి వివరాలు కనిపించకపోయినా, సాంకేతిక సమస్యలు ఎదురైనా సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువుల బుకింగ్ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, పట్టాదారు వివరాలతో సంబంధిత ఏఈఓలను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీని పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే బుకింగ్ చేసుకున్న రైతులకు డీలర్ల ఇబ్బందులు కలిగించినా, ఎరువులతో పాటు ఇతర లింక్ ప్రొడక్టులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేసినా వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఫిర్యాదులు అందితే సంబంధిత డీలర్లపై తగిన చర్యలు తీసుకుంటామని పి. జ్యోతి స్పష్టం చేశారు.

రెండవ సారి కాంగ్రెస్
మండల అధ్యక్షునిగా దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రెండవ సారి దొడ్డ బాలాజీ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఈ మేరకు దొడ్డ బాలాజీని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రెండవ సారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ మాట్లాడుతూ తనకు రెండవ సారి మండల అధ్యక్షునిగా నియమించడం పట్ల మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానం దంలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానన్నారు.



రాహుల్ గాంధీపై కేసులు ఎత్తివేయాలని మెట్ పల్లి లో కాంగ్రెస్ శ్రేణుల భారీ ధర్నా

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరా ఖండ్ పోలీసులు నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన ప్రాంతాలను గంగాజలంతో శుద్ధి చేయడం దళితుల పట్ల వివక్షకు నిదర్శనమని అన్నారు. ఈ ఘటనను



ప్రశ్నించిన రాహుల్ గాంధీపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు.ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రశ్నించే గొంతులను కేసులతో అణచి వేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయ త్నిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని జువ్వాడి నర్సింగరావు అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మాజీ జెడ్పీటీసీ ఆకుల



లింగారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్, మున్సిపల్ చైర్మన్ మైలారంపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్,అల్లూరి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్,కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, మైలారవు రాంబాబు,షేక్ మహమ్మద్, నాయిని సురేష్ గౌడ్, అంజిరెడ్డి, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్

హామీల అమలుపై ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ భారీ ధర్నా, వంటావార్పు పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

మెట్ పల్లి డివిజన్ /ఇబ్రహీంపట్నం:



ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 1000 రోజులు గడిచినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారీ ధర్నా, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు మహిళలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఎన్నికల ముందు చెప్పిన మాటలకు,అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు పొంతనలేదని అన్నారు.ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?"



అని ప్రశ్నించిన ఎమ్మెల్యే సంజయ్.. హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుం దని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ మరింత ఉధృతంగా ఉద్యమిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి,బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మెట్ పల్లి డివిజన్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో అఖండ నామ సంకీర్తన, ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మురళీ కృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్, ఆలయ కమిటీ అధ్యక్షులు మైలారపు లింబాద్రి నేతృ త్వంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి విశేష అర్చనలు, పంచామృతా భిషేకాలు, దివ్యాలంకరణలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి "ఓం నమో భగవతే వాసుదేవాయ" అఖండనామ సంకీర్తన కొనసాగడంతో ఆలయ ప్రాంగణం శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని భజనలు,నామసంకీర్తనలో భాగస్వాముల య్యారు.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మైలారపు లింబాద్రి మాట్లాడు తూ, భగవానుడు శ్రీకృష్ణుడు లోక రక్షణార్థం, ధర్మ సంస్థాపన కోసం అవతరించారని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత మార్గం సకల



మానవాళికి ఆచరణీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుని బోధనలను జీవితంలో ఆచరించి ధర్మబద్ధమైన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పట్టణానికి చెందిన ప్రముఖులు, వ్యాపా రవేత్తలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

స్వగ్రామం చేరిన రుద్రంగి వాసి మృతదేహం

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గడ్డం మోహన్ 48 అనే వ్యక్తి సౌదిలో బ్రెయిన్ స్ట్రోక్తో గత నెలలో మృతి చెందగా శుక్రవారంమధ్యాహ్నం గడ్డం మోహన్ మృతదేహం స్వగ్రామానికి చేరింది. గడ్డం మోహన్ మృతదేహం ఇంటి వద్దకు రాగానే కుటుంబ సభ్యులు బోరున విలపించారు.నిరుపేద కుటుంబానికి చెందిన మోహన్ వీసా గడువు ముగియడంతో పాటు జరిమానాలు, ప్రయాణ నిషేదం ఉండటంతో మోహన్ మృతదేహాన్ని దేశానికితీసుకురావడానికి ఇబ్బందులు తలెత్తగా కేంద్ర



హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించి సంబంధిత ఎంబసీతో మాట్లా డి మోహన్ మృతదేహాన్ని దేశానికి తీసుకురావడానికి కృషి చేశారని కుటుంబ సభ్యులు, గ్రామస్తు లు తెలిపారు. మోహన్ మృతదేహాన్ని రుద్రం గి కి తీసుకురావడానికి తీసుకు వచ్చేందుకు సహకరిం చారని మోహన్ కుటుంబ స భ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.మృతుడు మోహన్ కు భార్య దివ్య, కుమారుడు అరుణ్, కుమార్తెలు కవిత, అక్షయలుఉన్నారు.

మెట్‌పల్లి వార్త

ట్రాన్స్ఫార్మరా...కరుణించు..

సామాజిక కార్యకర్త వెంకట రెడ్డి వినూత్న నిరసన

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలో అప్రకటిత విద్యుత్ కోతలతో సతమతమవుతున్నామని ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి వినూత్నంగా శుక్రవారం రోజున నిరసన చేపట్టారు. స్థానికంగా అందుబాటులో ఉండవలసిన విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది పట్టణ ప్రాంతాల్లో ఉండడంతో సమస్యలు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది, రాత్రి, పగలు సమయాల్లో కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో దేవుడికే తెలుసు అని ఒక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఇకనైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు.

హామీల అమలుకు చర్యలు

కొండ్రికర్ల లో వంతెన నిర్మాణ పనుల పరిశీలన

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



పదవి ఉన్నా,లేకున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో పెద్ద వాగు పై రూ.6 కోట్లతో నిర్మిస్తున్న వంతెన ను శుక్రవారం జువ్వాడి నర్సింగరావు సందర్శించారు.ఈసందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ.. కొండ్రికర్ల గ్రామస్తులు 30సంవత్సరాల నుండి వాగు పై వంతెన లేక పడుతున్న ఇబ్బందులు ప్రస్తుతం తొలగిపోతాయని, నిర్మాణం పూర్తవుతున్న వంతెన ను చూసి ఆ గ్రామ ప్రజలందరూ చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల లింగ రెడ్డి, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి, జంగిటి రాజేందర్, పల్లి శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ లారీల తో అధ్వానంగా తయారవుతున్న రోడ్లు

దుమ్ము ధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బోయిన్ పల్లి ప్రజలు

పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్‌పల్లి మండల కేంద్రం గుండా రోజు నిత్యం వందలాది గ్రానైట్ లారీలు వెళ్లడం వల్ల దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామ ప్రజలు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పలు గ్రామాల నుండి వస్తున్న లారీల వల్ల రహదారి మార్గంలో ఎటువంటి నీరు పట్టకపోవడం వల్ల దుమ్ము ధూళి విపరీతంగా తయారై వివిధ వ్యాధుల బారిన పడుతున్నట్లు ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే గ్రానైట్ లారీల ఆగడాలను అరికట్టాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా వాహనదారులకు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపి వాహనాలకు ఇతర మార్గాలను అన్వేషించాలని కోరుతున్నారు. బోయిన్ పల్లి నుండి దేశాయిపల్లి వెళ్ళు రహదారి మధ్యలో కొన్ని ప్రాంతాలలో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయని దాని ద్వారా రాత్రి సమయాలలో ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే నివారణ అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ మోసాల పై తంగళ్లపల్లిలో వంటావార్పు తో నిరసన

కేటీఆర్ పిలుపుతో 4వ రోజు హోరెత్తిన నిరసనలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

420 హామీలు,6 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గా ప్రజలను నిలువునా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తాడూర్ చౌరస్తా వద్ద శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంట వార్పుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు చేపట్టిన 4వ రోజు నిరసనల్లో భాగంగా మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు,మహిళలతో సదస్సు,వంటావార్పు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వృద్ధులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు,మహిళలకు నెలకు రూ. 2,500 పెన్షన్ ఇస్తామని,కళ్యాణలక్ష్మి కింద తులంబంగారం ఇస్తామని, విద్యార్థి నులకు స్కూటీలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని మండిపడ్డారు.పించన్ల పేరుతో వంచన,మహిళల నోట మట్టి కొడుతున్న కాంగ్రెస్ సర్కార్ పాలన దండగ అని నినాదాలు చేశారు.రోడ్డు పై కూర్చొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ, వంటావార్పు చేసి తమ నిరసనను తెలియజేశారు.కేసీఆర్ హయాంలో ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందాయని, కాంగ్రెస్ వచ్చాక ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని, ప్రజలు



తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ బింకర్ రాజన్న,ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ పడగల మానస రాజు,ఫ్యాక్స్ వైస్ ఛైర్మన్ వెంకట రమణారెడ్డి,బిఆర్ఎస్ మండల నాయకులు వేణుగోపాల్ రావు,మాట్ల మధు, తాండ్ర రవీందర్ రావ్,మదన్ రెడ్డి,ఏసి రెడ్డి రామ్ రెడ్డి,నవీన్ రావ్,జవహర్ రెడ్డి,మోతె మహేష్,శ్రీకాంత్ రెడ్డి,కడారి నవీన్ రెడ్డి,అలవాల సాయి,పవన్ రెడ్డి,అమర్ రావు,శ్రీకాంత్ రావు,పరశురాములు,గుగ్గిల ఆంజనేయులు, కురుమ రాజయ్య,సతీష్ రెడ్డి,ఎల్లం, చంద్రారావు,కందుకూరి రామా గౌడ్, జీవన్,బుస్స లింగం,సర్పంచులు,యూత్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో నేతన్న చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ మీదుగా గాంధీ చౌక్ వరకు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు .అనంతరం గాంధీ చౌక్ వద్ద వెయ్యి రోజుల ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా పటాకులు పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కార్మిక, కర్షక, రైతు వర్గాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. మహిళలకు ఉచిత



బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు వరకు, 500 కే సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను ప్రజాపాలనలో అర్హులందరికీ అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పెంపు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ చేయలేదు, 10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రైతు రుణమాఫీ తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర దేవరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడపు చంద్రకళ, కౌన్సిలర్లు, మండలాల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

బిఆర్ఎస్ నాయకుల వంటావార్పు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు సౌకర్యం కంటే ఇబ్బందులు పెంచిందని అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆర్టీసీపై భారీ ఆర్థిక భారం పడిందని తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలు, విద్యార్థినులకు స్కూటీలు, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఏమైందని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో ప్రభుత్వం నిరక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాల ని డిమాండ్ చేశారు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇతరత అర్హులైన వారికి పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడవరోజు వంటావార్పుతో నిరసన

పెద్దలింగాపూర్‌లో టీఆర్ఎస్ నాయకుల ఆందోళన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఏడు రోజుల నిరసన మూడవ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో నాయకులు శుక్రవారం వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 420 హామీలు ఇచ్చిందని,వాటిలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తంగళ్లపల్లి,ప్రభాతవార్త



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూశ్రీ కృష్ణుడు భగవద్గీతను అర్జునునికి బోధించి, చెడును పారద్రోలి మంచిని రక్షించాడని,ఆయన నుండి భక్తి, ప్రేమ, అంకితభావం, సంతోషం వంటి నీతులను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ పండుగను గోకులాష్టమి,ఉట్ల పండుగ అని కూడా పిలుస్తారని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో ఉట్టికొట్టే కార్యక్రమం,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బెల్లం,అటుకులు, నెయ్యి,పాలతో నైవేద్యం తయారు చేసి స్వామికి నివేదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పుతో నిరసన

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట పట్టణ అధ్యక్షులు జింజర్ చక్రపాణి అధ్యక్షతన వంటావార్పు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెయ్యి రోజులైనా నెరవేర్చలేదని వంట వార్పుతో పాటు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. అనంతరం రోడ్డుపై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచిన అమలు చేయడం లేదని ఆరోపించారు. మహిళలకు తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, పెన్షన్ల పెంపు పథకాలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లి రామ్మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ,మ్యాన రవి,వెంగళ శ్రీనివాస్,కౌన్సిలర్ బాలు, భాగ్యలక్ష్మి, అరుణ, స్వాతి, చిన్న సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్ర వేడుకలు

గంభీరావుపేట,ప్రభాతవార్త:



ఆఖరి శ్రావణ శుక్ర వేడుకలు గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్ర వారం ఘనంగా జరిగాయి. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నాయక మ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి మంగళహారతులు సమర్పించారు. వేడుకల్లో పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు.మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు బోప్ప దేవయ్య,తోట ఆగయ్యలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మ వారి ఆశీస్సులతో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోఎర్ర నరసయ్య,కూర సురేష్, వేపాల రాజేందర్,జిల్లెల్ల పరశురాములు, గంట శ్రీనివాస్, గంట అశోక్, పల్లె బాలయ్య, వేపాల పెద్ద రామచంద్రం,వెంకటి,చిన్న రామచంద్రం లతోపాటు మహిళలు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమం పరుగులు.. అభివృద్ధి అడుగులు..!

-వెయ్యి రోజుల ప్రజా పాలన సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

-1000 బైక్‌లతో కొడిమ్యాల నుంచి పూడూర్ వరకు విజయోత్సవ ర్యాలీ

-చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన 1000 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలంలో శుక్రవారం ఘనంగా విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కొడిమ్యాల మండల కేంద్రం నుంచి పూడూర్ వరకు సుమారు 1000 బైక్‌లతో భారీ విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా భాగస్వామ్యంతో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. 1000 రోజుల పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్, రూ.2 లక్షలలోపు రైతులకు ఏకకాల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లకు రూ.500 బోనస్, మహిళల ఆర్థిక సాధికారత కోసం రుణాలు అందించడం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా చొప్పదండి మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్, రామడుగు మండలానికి ఏటీసీ సెంటర్, గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల, కొడిమ్యాల మండలానికి పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని అన్నారు. రాబోయే రోజుల్లో కొండగట్టు అభివృద్ధితో పాటు సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ బ్రోకర్ రేవంత్ రెడ్డి రోజులు దగ్గరపడ్డాయి

-మాజీ మంత్రి రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన తాటిపర్తి జీవన్ రెడ్డి

-హామీల అమలులో కాంగ్రెస్ విఫలం :దావా వసంత సురేష్



సారంగాపూర్ ప్రభాత వార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో భారీ నిరసన ర్యాలీ, వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.పెంబట్ల గ్రామ శివారు నుంచి దుబ్బ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు బీఆర్ఎస్ జెండాలు చేతబట్టి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, "జై తెలంగాణ.. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినదించారు. అనంతరం రోడ్డుపై వంటా వార్పు నిర్వహించి బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణ లక్ష్మికి అదనంగా తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, బీడీ కార్మికులకు పెన్షన్ పెంపు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో ప్రజలు అడగకముందే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. వృద్ధులు, వికలాంగులు, బీడీ కార్మికులకు ఆసరాగా పెన్షన్లు అందించారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా ద్వారా అండగా నిలిచారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చారు" అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను యూరియా కోసం ఇబ్బందులకు గురిచేస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. యూరియా పంపిణీలో ఆంక్షలు విధించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జగిత్యాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మందగించాయని విమర్శించారు. గ్రామాల్లో మంజూరైన పనులు పూర్తి చేయడం లేదని, వంతెనలకు అప్రోచ్ రోడ్లు కూడా ఏర్పాటు చేయడం లేదని అన్నారు. ఉపాధి హామీ నిధుల సక్రమంగా మంజూరు చేయక సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారి. భూములను 22ఏలో పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. భూములపై నిషేధాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది" అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ కింద రూ.లక్ష అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు, పాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ సత్యం రావు, కొనాపూర్ సర్పంచ్ ఆకుల రమేష్, మాజీ ఎంపీపీ జితేందర్, కొల్ముల రమణ, మసర్తి రమేష్, ధరా రమేష్ బాబు, బర్కాం మల్లేశం, ముక్క శంకర్, శీలం ప్రవీణ్ కుమార్, ఆకుల రాజిరెడ్డి, బైరీ మల్లేశం, ప్రసాద్, రవి, సుభాష్, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

ఘనంగా శ్రావణ కృష్ణాష్టమి పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ పరిధిలోని చింతకుంట చెరువు సమీపంలో ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో శ్రావణ మాస కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీ ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా చందనాభిషేకం, చెరుకు గడల అలంకరణ చేశారు. అనంతరం లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం చేస్తూ విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి ముడుపులు కట్టారు.విజేతలకు బహుమతుల ప్రదానం:శ్రావణ మాసం ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు లక్కీ డిప్ నిర్వహించారు. డిప్ ద్వారా ఎంపిక చేసిన ముగ్గురు విజేతలకు ప్రత్యేక బహుమతులతో పాటు అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదం, తాంబూలాలను ఆలయ అర్చకుల ఆశీర్వచనాలతో అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భారతాల సాగర్, గీత, అర్చకులు శ్రీహరి, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, పద్మావతి, సునంద, అవంతిక, సునీత, పూర్ణ, యశోద, జ్యోతి, వసంత, పావని, సుశీల, దేవిక, గంగమ్మ, ప్రియాంక, పుష్ప, వేదశ్రీ, వైష్ణవి, శ్రావణి, అరుణ, కవిత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ మోడల్ స్కూల్‌లో కన్నులపండువగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా, నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు,రాధల రూపాల్లో అలంకరించుకుని ఆకట్టుకున్నారు. పాఠశాలకు చెందిన యు.కే.జీ. విద్యార్థిని రుద్రంగి ఈశాన్వి, తన తండ్రి రుద్రంగి రాఘవేంద్ర ప్రోత్సాహంతో వేసిన ప్రత్యేక కృష్ణుడి వేషధారణ ఉపాధ్యాయులను,తోటి విద్యార్థులను విశేషంగా అలరించింది.చిన్నారులు వేసిన వివిన్న వేషధారణలు,ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ఉట్టి కొట్టే ఘట్టాలు పాఠశాల ప్రాంగణంలో కన్నులపండువగా సాగాయి. పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకే ఇలాంటి పండుగ వేడుకలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:శాసనమండలి బి ఆర్ ఎస్ పార్టీ ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.కళాశాల యూనియన్ ప్రెసిడెంట్ స్థాయి నుండి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ, ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మన్ మరియు రాష్ట్ర మంత్రిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన ఎల్. రమణ నాయకత్వాన్ని ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొనియాడారు. క్యాంప్ కార్యాలయంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కలిసి భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమ ప్రియతమ నేత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బిఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షించాయి.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతి నిధులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్సీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ పేరున ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

శాసనమండలి ఉపనేత, ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో శ్రీ గాయిత్రి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్వామి వారికి ఎమ్మెల్సీ ఎల్ రమణ పేరున ప్రత్యేక సంకల్పం చెప్పించి అర్చనలు జరిపించారు. బహుజన నేతగా ప్రజలకు నిరంతరం సేవ లందిస్తున్న ఎల్. రమణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా స్వామివారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు, స్థానికులకు తీర్థప్రసాదాలు మరియు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం బాధ్యులు, ప్రముఖులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రెడ్డి కార్పొరేషన్‌కు వెయ్యి కోట్ల నిధులు విడుదల చేయాలి

-8న జరిగే రెడ్ల నిరసన దీక్షను విజయవంతం చేయాలి

-రెడ్డి జాక్ ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి

మానకొండూర్: ప్రభాతవార్త :



రెడ్డి కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల నిధులు విడుదల చేయాలని రెడ్డి జాక్ ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి డిమాండ్ చేశారు. మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం హాలో..రెడ్డి..ఛలో ఇందిరాపార్క్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెండ్యాల రాంరెడ్డి, రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...ఈనెల 8న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరుగబోయే రెడ్ల నిరసన దీక్షకు తెలంగాణ జిల్లాల నుండి పెద్ద ఎత్తున రెడ్లు తరలిరావాలని కోరారు.మాటిచ్చి మరచిపోయిన రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడానికే దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు.రెడ్డి కార్పొరేషన్ తో పాటు రైతు భీమా పథకం కొనసాగించాలని,ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను అన్ని ప్రభుత్వ విభాగాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. రైతు కుటుంబాలను పెద్ద దిక్కును కోల్పోతే ఆ ఇంటికి ఆర్థిక బరోసా ఇచ్చే రైతు భీమా పథకం కొనసాగించాలని,పేద రెడ్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మన పిల్లల భవిష్యత్ కోసమే చేస్తున్న దీక్షకు తెలంగాణ జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి రెడ్డి కుటుంబం నుండి ఒకరు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతి రెడ్డి,రెడ్డి జాక్ జిల్లా అధ్యక్షుడు జున్నూతుల రాజారెడ్డి,నరహరి లక్ష్మారెడ్డి,పటేల్ శ్రీనివాస్ రెడ్డి,మర్రి రాజిరెడ్డి,గుర్రాల వెంకటరెడ్డి,రామంచ మల్లారెడ్డి,కొత్త రఘుపతి రెడ్డి,మందల సంపత్ రెడ్డి,ముదిగంటి జీవన్ రెడ్డి,గోగూరి రవీందర్ రెడ్డి,కంది వీరారెడ్డి,కందుల యుగేందర్ రెడ్డి,పబ్బతి గోపాల్ రెడ్డి,గోగురు మల్లారెడ్డి,మాడ రాజిరెడ్డి,కాసం శేఖర్ రెడ్డి,గోగురు శ్రీనివాస్ రెడ్డి,కొత్త వెంకటరెడ్డి,మందల మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ యాదవ సంఘం లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆవుల ఓదెలు, మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ పోలం అంజయ్య, సంఘం నాయకులు ఆవుల అంజయ్య, దాడి ఓదెలు, వేల్పుల ఓదెలు, వేల్పుల మల్లేష్, ఆవుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండలం రామ కృష్ణ కాలనీ యాదవ సంఘంలో శ్రీకృ ష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని చిత్రప టానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆవుల ఓ దెలు, మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ పోలం అంజయ్య, సంఘం నాయకులు ఆవుల అంజయ్య, దాడి ఓదెలు, వేల్పుల ఓదెలు, వేల్పుల మల్లేష్, ఆవుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి వేడుకల్లో గడ్డం నాగరాజు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలం కేంద్రానికి చెందిన గసిగంటి మల్లికార్జున్ సంతోషి ఇద్దరి కూతుర్లు స్వాతి అజయ్, సాత్విక రాజశేఖర్ వివాహం మానకొండూర్ సుప్రీం ఫంక్షనల్లో శుక్రవారం జరిగింది. వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మండల నాయకులు శ్రీనివాస్, మహేష్, కొండ్ర సురేష్.మండల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చిన్ని కృష్ణుని రూపంలో మురిపిస్తున్న ముద్దుల బాబు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఇళ్లలో పండుగ వాతావరణం సంతరించుకుంది. లోకరక్షకుడైన ఆ నందనందనుని పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని తల్లిదం డ్రులు తమ చిన్నారులను బాలకృష్ణునిగా అలంకరించి మురిసి పోయారు. తలపై పీతాంబర వర్ణపు కిరీటం, అందులో మెరుస్తున్న నెమలి పించం, నొసటన తిలకం, మెడలో బంగారు హారాలు, చేతిలో చిరు మురళితో (పిల్లనగ్రోవి) ఈ బాబు సాక్షాత్తూ ఆ గోపాలకృష్ణుడినే తలపిస్తున్నాడు. పాదాలకు పెట్టిన పారాణి, ఆ పసివాడి అమాయకపు చూపులతో ఉన్న ఈ చిన్ని రుద్రాక్షుడు అందరినీ ఆకట్టుకుంటున్నాడు.

ప్రజల ముందుకు ఉపాధి పనుల లెక్కలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ మంచరామిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీ నివేదికను శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో సమర్పించారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉపాధి పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం గ్రామస్థుల సమక్షంలో వెల్లడించింది. పనుల అమలు తీరు, సంబంధిత రికార్డులు, పథకం ద్వారా లబ్ధి పొందిన వివరాలపై గ్రామసభలో చర్చించారు.ఈ సందర్భంగా పనుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనానికి సామాజిక తనిఖీ ప్రక్రియ దోహదపడుతుందని అధికారులు వివరించారు. గ్రామస్థుల సమక్షంలో నివేదికను సమర్పించి, పథకం అమలుకు సంబంధించిన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు లక్షి మ్మ, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, సామాజిక తనిఖీ డీఆర్పీ, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎల్. రమణకి చెస్ అకాడమీ ప్రారంభోత్సవ ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణంలో నూతనంగా ప్రారంభించనున్న "జీని యస్ చెస్ అకాడమీ" ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ శ్రీ ఎల్. రమణ కి జగిత్యాల వారి నివాసంలో అకాడమీ డైరె క్టర్ అనూప్ కంకటి, గోగికర్ సంగీతడాక్టర్ నవీన్‌లు మర్యాదపూర్వక కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు.సెప్టెంబర్ 6 (ఆదివారం) ఉదయం 11:00 గంటలకు జగిత్యాల సాయిబాబా గుడి ఎదురుగా జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని వారు కోరారు.



కరీంనగర్ వార్త

సేవా సంకల్ప అభియాన్‌ను విజయవంతం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సేవా సంకల్ప అభియాన్ జిల్లా కార్యశాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిర్విరామ సేవా ప్రయాణాన్ని, వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈనెల 17 నుండి అక్టోబర్ 17 వరకు చేపట్టే ఖిసేవా సంకల్ప అభియాన్ఖి కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులంతా కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని, అంకితభావాన్ని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు, మంచిర్యాల జిల్లా ఇంచార్జి కన్నబోయిన ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రాం కన్వీనర్ మాడ వెంకటరెడ్డి,రాష్ట్ర, జిల్లా నాయకులు, మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు 35 మంది ఎంపిక

-డిఈఓ చైతన్య జైనీ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

202627 విద్యా సంవత్సరానికి గాను కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు 35 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం, వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడం, పాఠశాలల అభివృద్ధిలో క్రియాశీల కంగా వ్యవహరించడమే కాకుండా ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన ఉపాధ్యా యులను ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 11:00 గంటలకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ 35 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించ నున్నట్లు డిఈఓ వెల్లడించారు. ఈ సందర్భంగా పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

నిమ్స్‌లో ఈహెచ్ఎస్ ఉచిత ఓపీ సేవలు

-నిమ్స్ డైరెక్టర్ డా.రాహుల్ దేవరాజ్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :

తెలంగాణ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ లబ్ధిదారులకు నిమ్స్ లో నగదు రహిత ఔట్‌పేషెంట్ సేవలను కొనసాగించాగిస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డా.రాహుల్ దేవరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిధిలోకి వచ్చే ఉద్యోగులు, పెన్షనర్ లు, వారి అర్హులైన కుటుంబ సభ్యులందరికీ నిమ్స్ లో నగదు రహిత ఓపీ సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.నిమ్స్ లో అందుకు అవసరమైన మార్పులు చేయాలని, ఓపీ రిజిస్ట్రేషన్, ఓపీ బిల్లింగ్ కోసం టీజీఈహెచ్ఎస్ కేటగిరీ అందుబాటులో ఉండేలా చూడాలని ఐటీ విభాగాన్ని ఆదేశించినట్లు తెలిపారు.సంబంధిత అధికారులు, సిబ్బంది మార్పులకు అనుగుణంగా గదిలో నిర్వర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కమలాపూర్ లో కౌశిక్ రెడ్డి నిరసన

కమలాపూర్: ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బస్టాండ్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం బస్ స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఇస్తామన్న హామీలు వెయ్యి రోజులైనా అమలు చేయలేదని, ఆరు గ్యారంటీలను నెరవేర్చ లేదని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, మొన్న వచ్చి ఇండ్లు పంచినా ఇప్పటి వరకు లబ్ధిదారులకు ఇవ్వడం లేదని, మోలిక వసతులు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్ లో లక్ష ఎకరాలను బ్లూ లిస్ట్ లో పెట్టి బ్లూ మెయిల్ చేస్తున్నారని, వట్టి నాగులపల్లి వద్ద రెండు వేల కోట్ల ఆస్తిని దోచుకునే ప్రయత్నం చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష అని, పొంగులేటి జాగ్రత్తగా మాట్లాడాలని, తాట తీస్తామని హెచ్చరించారు. తెలంగాణ గడ్డ కేసీఆర్ అడ్డా అని అన్నారు. కేసీఆర్ కంటే ఏ ఒక్క రంగంలోనైనా మీరు మెరుగైన పని చేశారో నిరూపిస్తే



తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. సొంత మంత్రి కొండా సురేఖ బిడ్డనే 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారని చెప్పడం మీ మంత్రులే కదా అని ఎద్దేవా చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధమేనని, కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు. మీరు ముందు ఎమ్మెల్యేలుగా గెలవండి చూద్దాం, సింగిల్ డిజిట్ కూడా రావు, డిపాజిట్లు కూడా దక్కవని విమర్శించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కౌడగాని రాజేష్, పిఎసిఎస్ చైర్మన్ సంపత్ రావు, నవీన్ కుమార్, లక్ష్మణ్ రావు, తిరుపతిరావు, ఇంద్రసేన, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, విజయ్, సమ్మయ్య, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులతో అర్హులను ఆదుకుంటున్నాం వొడితల ప్రణవ్

కమలాపూర్: ప్రభాత వార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన పేదలను ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని 18 గ్రామాల్లో పర్యటించిన ఆయన, 18 లక్షల విలువ చేసే 51 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేయడంతో లబ్ధిదారులు భావోద్వేగానికి గురై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. ఆసుపత్రి ఖర్చులతో ఇబ్బంది పడే పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా భరోసా కల్పిస్తున్నామన్నారు. మన ఊరు మన కాంగ్రెస్ మన ప్రణవ్ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని, వాటి పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. సంక్షేమ పథకాలను కుల, మతాలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్, మార్కెట్ చైర్ పర్సన్ ఝాన్సీ రాణి రవీందర్, డీసీసీ కార్యదర్శి మాట్ల రమేష్, బ్లాక్ అధ్యక్షుడు బాలసాని రమేష్, మాజీ మండల అధ్యక్షుడు బొల్లం రాజిరెడ్డి, సీనియర్ నాయకులు తడక శ్రీకాంత్, కెత్త రవి, పాక చంద్రమోళి, భాషబోయిన రమేష్, మాట్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

కమలాపూర్: ప్రభాత వార్త.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వరంగల్ కు చెందిన వ్యవసాయ విద్యార్థులు కోమల్, సింధు ప్రియా, దీపిక గూడూరు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని 20 మంది రైతులకు చెందిన పొలాల్లో మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్ లో భూసార పరీక్షలు నిర్వహించారు. భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్ తో పాటు సూక్ష్మ పోషకాల శాతాన్ని గుర్తించారు. అనంతరం పరీక్ష ఫలితాలతో కూడిన సాయిల్ హెల్త్ కార్డులను రైతులు రమేష్, చంద్రశేఖర్ తదితరులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పంటకు అవసరమైన పోషకాలు వేర్వేరుగా ఉంటాయని, పరీక్ష చేయకుండా ఇష్టానుసారంగా యూరియా, డీఏపీ వంటి రసాయన ఎరువులు వాడితే భూమి సారం దెబ్బతినడంతో పాటు పెట్టుబడి కూడా పెరుగుతుందని తెలిపారు. ఏ భూమిలో ఏ పోషకం తక్కువగా ఉంది, ఏ ఎరువు ఎంత మోతాదులో వేయాలి, జింక్, బోరాన్ వంటి సూక్ష్మపోషకాల లోపాన్ని ఎలా సవరించాలి అనే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము వల్భాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎం పిటి సి జీడి శోభ వెంకటస్వామి తండ్రి మారముల్ల దుర్గయ్య గత 10 రోజుల క్రితం మృతిచెందగా, తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్ర వారం వల్భాపూర్ గ్రామానికి చేరుకుని, మృతికి గల కారణాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపాడు. ఆయన వెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావిద్ అలీ, బిఆర్ ఎస్ సీనియర్ నేత కామిడి శ్రీనివాస్ రెడ్డి, నేతలు మధు సగర, రాజేష్ సగ రలు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని ప్రారంభిన సర్పంచ్



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము రామకృష్ణాపూర్ గ్రామంలో విపంచి సంస్థ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయగా , దీనికి గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి, ఉప సర్పంచ్ మ్యాకల మహిపాల్ రెడ్డిలు త మ పాలక వర్గం, గ్రామస్థులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దీనితో విద్యార్థులకు పుస్తకాలు అందుబాటులోకి తీసుక రావడము ద్వారా వారికి విద్య, విజ్ఞానం పఠాన శక్తి , వ్యక్తివికా సానికి తోడ్పడాల నే ఉద్దేశ్యముతో విపంచి ఫౌండేషన్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు.



1000 రోజుల కాంగ్రెస్ పాలన హిట్టు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.

వీణవంక, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో పేదలకు సన్నబియ్యం, ఇందిరమ్మ గృహాల నిర్మాణాలు, రేషన్ కార్డులతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు బోనస్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు , రైతులకు రైతు భరోసా, రుణమాఫీ నిరుద్యోగులకు 67 వేల లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల మనస్సును గెలుచుకొన్నదని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి కొనియాడారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే చేసింది శూన్యమని, అభివృద్ధి నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తో సాధ్యమవుతుందని వివరించాడు.

పంటల నమోదు పక్కాగా జరగాలి ఏఈవో నిఖిల్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ప్రభుత్వ మద్దతు ధరతో పంటలు అమ్ముకోవాలంటే రైతులు తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఏఈవో నిఖిల్ స్పష్టం చేశారు. వానాకాలం2026 సీజన్‌కు సంబంధించి పెద్ద పాపయ్య పల్లెలో ముమ్మరంగా సాగుతున్న ఈక్రాప్ నమోదు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ... పంటల నమోదును ఈసారి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ఆన్‌లైన్ విధానంలో చేపట్టిందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నియమితులైన వాలంటీర్లు నేరుగా రైతుల పొలాల వద్దకే వస్తారని చెప్పారు. సర్వే నంబర్ల ఆధారంగా వారు సాగు చేసిన పంటను పరిశీలించి, అక్కడికక్కడే ఫోటోలు (జియో ట్యాగింగ్) తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ డేటా ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందని, అలాగే ప్రకృతి విపత్తుల నష్టపరిహారం, బ్యాంకు రుణాలు ఈ వివరాలపైనే ఆధారపడి ఉంటాయని గుర్తుచేశారు. కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండి, వాలంటీర్లు వచ్చినప్పుడు తమ ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకాల వివరాలు అందించి ఎలాంటి తప్పులు లేకుండా పంటల నమోదును పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

వివాహ వేడుకకు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్‌లో నిర్వహించిన వివాహ శుభకార్యానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు విచ్చేశారు. ఈ వేడుకలో నూతన వధూవరులను ఆయన ప్రత్యేకంగా ఆశీర్వదించి, కుటుంబం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, నాయకులు తాటిపెల్లి రాజన్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు నిబంధనలను అతిక్రమించి భూ కబ్జా

కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితుడు

పెండింగ్ కేసులున్న నిర్మాణ పనులు

నిరాటంకంగా సాగుతుండటంపై ఆందోళన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా తన భూమిని ఆక్రమించి అక్రమ షెడ్లు నిర్మిస్తున్నారని పట్టణానికి చెందిన ఆడప సంతోష్‌కుమార్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ కేసులు ఉన్నప్పటికీ నిర్మాణ పనులు నిరాటంకంగా సాగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అడప సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలోని గాంధీ బొమ్మ వెనుక ఉన్న 425 గజాల స్థలాన్ని తాను అధికారికంగా బ్యాంకు వేలంలో దక్కించుకున్నానని తెలిపారు. అయితే పడాల నరేష్‌గౌడ్, ఏడ్ల శంకరయ్యలు కలిసి తన సొంత స్థలంతో పాటు అదనంగా 115 గజాలను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ ల్యాండ్ వివాదంపై పెద్దపల్లి కోర్టులో కేసులు నడుస్తున్న సమయంలోనే మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు వ్యతిరేకంగా నోటీసులు జారీ చేశారని గుర్తుచేశారు. నిబంధనలను తుంగలో తొక్కి మళ్లీ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని, కోర్టు నుంచి స్టే ఆర్డర్లు ఉన్నప్పటికీ కబ్జా చేయడానికి యత్నాలు జరుగుతున్నాయని సంతోష్‌కుమార్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ కేసుకు సంబంధించి హైకోర్టులోనూ విచారణ జరుగుతున్నా, కమిషనర్ ఆర్డర్



అమల్లో ఉన్నా.. సెలవు దినాన్ని ఆసరాగా చేసుకుని శుక్రవారం రోజున ఆక్రమిత ప్రాంతంలో షెడ్డు నిర్మాణం చేపట్టారని మండిపడ్డారు. ఈ భూ వివాదానికి సంబంధించిన కోర్టు ఇంజక్షన్ కాపీలు, మున్సిపల్ నోటీసులను తన ఫిర్యాదు పత్రాలతో పాటు కలెక్టర్ మరియు మున్సిపాలిటీ అధికారులకు అందజేసినట్లు వివరించారు. కోర్టు తీర్పు వచ్చే వరకు వివాదాస్పద స్థలంలో అన్ని రకాల నిర్మాణ పనులను నిలిపివేయాలని, అధికారులు వెంటనే స్పందించి ఈ కబ్జా ప్రయత్నాలను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఇదే విషయంపై స్థానిక పోలీసులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోకపోవడం బాధాకరమని సంతోష్‌కుమార్ వాపోయారు. కోర్టు పరిధిలో నడుస్తున్న భూ వివాదంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కళావతి, లక్షి మ్మ రాజం, ఎస్. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

అంతర్గాం, ప్రభాతవార్త:



గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయ తో పనిచేసి గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. శుక్రవారం అంతర్గాం మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే అధికారులు, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి ఈ మేరకు మాట్లాడారు. ముందుగా ఆయా శాఖల ద్వారా మండలం లోని గ్రామాల్లో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పనుల వివరాలను అధికారులు సభా ముఖంగా తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి రోడ్లు, తాగునీటి సరాఫర, పారిశుద్ధం నిర్వహణ, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ, వైద్య సదుపాయాల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియ లో భాగంగా అధికారులు,బి. ఎల్. ఓ లు ఏ ఒక్కరి ఓటు కూడా గల్లంతు కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్గాం మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సి. ఈ. ఓ. ఆకుల సంజీవ రావు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ఎంపీడీఓ తిరుపతి, తహసీల్దార్ ప్రసాద్ రావు, మండల పంచాయతీ అధికారి వేణు మాధవ్, మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్,ఆయా శాఖ ల అధికారులు రాజ్ కుమార్, నరేష్,అనూష,రమేష్, సర్పంచ్ లు దారవేణి సాయి కుమార్, గుంట బాపు, లోకేష్, విమల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోత్కపల్లిలో గడ్డి మందు కలకలం

ఫెర్టిలైజర్ దుకాణంలో పారాక్వాట్ డైక్లోరైడ్ ఉన్నట్లు ప్రచారం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని ఓ ఫెర్టిలైజర్ దుకాణంలో నిషేధిత గడ్డి మందు పారాక్వాట్ డైక్లోరైడ్ 24 శాతం ఎస్ఎల్ లభ్యమైనట్లు శుక్రవారం ప్రచారం జరగడంతో కలకలం రేగింది. వరి పంటకు ఈ మందు అమ్మకాలు, వినియోగంపై నిషేధం ఉన్న నేపథ్యంలో ఘటన చర్చనీయాంశంగా మారింది. నిషేధిత మందు దుకాణంలోకి ఎలా చేరిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు దుకాణంలోని స్టాక్, కొనుగోలు-అమ్మకాల రికార్డులు, బిల్లులు, లైసెన్సులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని రైతులు కోరుతున్నారు. అయితే మందు ఎంత పరిమాణంలో ఉంది, సరఫరా చేసిన వారు ఎవరు, విక్రయాలు జరిగాయా అనే వివరాలు అధికారుల విచారణ అనంతరం తేలాల్సి ఉంది.

హరిపురంలో ఉత్సాహంగా ఉట్టి కొట్టిన చిన్నారులు

ఓదెల,ప్రభాతవార్త:




శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్క రించుకుని ఓదెల మండలం హరిపురం గ్రా మంలో చిన్నారులు ఉట్టి కొట్టి సందడి చేశారు. గ్రామ ప్రజలు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గా జుల శ్రీచరణ్, గాజుల యశ్వంత్, గాజుల మనోజ్, వెంకటేష్, గాజుల అన్వేష్, మాటూరి మహేశ్వర్, గాజుల రాహుల్, గాజుల మధు, గాజుల వరుణ్, గడ్డం మోహ, రుద్ర, గాజుల అక్షయ, గాజుల సోను, గాజుల అక్షిత, గాజుల విశ్వశ్రీ, మాటూరి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ తనిఖీల్లో వెలుగుచూసిన 153 పెండింగ్ చలానాలు

స్వచ్ఛందంగా చెల్లింపుట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్

పెద్దపల్లిలో ముమ్మరంగా వాహన తనిఖీలు

హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం చేపట్టిన వాహన తనిఖీల్లో ఓ ద్విచక్ర వాహనంపై ఏకంగా 153 పెండింగ్ చలానాలు ఉన్నట్లు బయటపడిందని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ వెల్లడించారు. ఈ తనిఖీల సమయంలో వాహనాన్ని నిలిపి తనిఖీ చేసి, సదరు వాహనదారునికి కౌన్సిలింగ్ ఇవ్వగా.. ఆయన వెంటనే స్పందించి ముందుగా 31 చలాన్ల మొత్తాన్ని స్వచ్ఛందంగా చెల్లించాడని తెలిపారు. ప్రయాణ సమయంలో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించి చలానాలు తెచ్చుకోకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ఆయన వాహనదారులకు సూచించారు.



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:







మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులకు శుక్రవారం మండల విద్యాధికారి మహేష్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి చెందిన గురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపా ధ్యాయుల పురస్కారాలు వచ్చినందుకు గర్వకారణమని వారు చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడి పాఠశాలల అభి వృద్ధికి కృషి చేయడం, మొదలైన, అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపా ధ్యాయ ఎంపిక కమిటీ ముగ్గురుని ఎంపిక చేసిందని ఆయన అన్నారు ఎంపికైన వారిలో మండల కేంద్రానికి చెందిన కే వెంకటేష్ ఇంచార్జ్ పరదాన ఉపాధ్యాయులు జెడ్ పి హెచ్ ఎస్ న్యూ సంపత్ ఎంపీపీఎస్ తారపల్లి ఎస్ కే గోరి సిఆర్టి కేజీబీవీ లో ఉన్నారు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.

విద్యా రంగంలో సత్తా.. ఉత్తమ గురువులుగా ఎంపిక!

ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అభినందనలు







సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికయ్యారు. విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయడం, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం, బోధనలో నూతన విధానాలను అవలంబించడం, విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ ఎంపిక కమిటీ వీరిని ఎంపిక చేసింది.పురస్కారాలకు ఎంపికైన వారిలో సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జి హెచ్ ఎం ॥ ఎస్. రత్నాకర్‌రెడ్డి, గర్రెపల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) పి. వెంకటేశం, పెరుకపల్లి ఎంపీ పీ ఎస్ ఎస్ జి టి ఎం. మునికుమార్ ఉన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమంలో వీరు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోను న్నారు.స్ఫూర్తిదాయకం..ఒకే మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక కావడం సుల్తానాబాద్ మండలానికి గర్వకారణమని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య అన్నారు. అవార్డులకు ఎంపికైన ఎస్. రత్నాకర్‌రెడ్డి, పి. వెంకటేశం, ఎం. మునికుమార్‌లను అభినందించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారి సేవలు మండలంలోని ఇతర ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన ముగ్గురికి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ పంచాయతీ భవనం పాత స్థానంలోనే నిర్మించాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇందూర్తి గ్రామ పంచాయతీ భవనాన్ని పాత స్థానంలోనే నిర్మించాలని ఆ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును గ్రామస్తులు ఆయన నివాసంలో కలిసి శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుత ఇం దూర్తి సర్పంచ్ లావణ్య ఏకపక్ష నిర్ణయంగా గ్రామ పంచాయతీని ఊరు బయటకు, ప్రజలకు, వయోవృద్ధులకు అందుబాటులో లేని స్థలానికి తం లిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాత గ్రామ పంచాయతీ స్థానంలోనే నూ తన నిర్మాణం చేపట్టాలని వారు తమ విన్నపంలో కోరారు. వినతి అంద జేసిన వారిలో పి.శ్రీనివాస్, బి.అనిల్, అజయ్, మహేష్, రాజేశం, ఆర్.కొమురయ్య, డి.సారయ్య, టి.శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యనియన్ నాయకులు సిరిపల్లి కృష్ణ, గ్రామస్తులున్నారు.

మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక శ్రీకృష్ణ జన్మాష్టమి

సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ లో రెండు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఎంతో శోభాయమానంగా జరిపారు. ఈ వేడుకలకు హాజరైన సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, శ్రీకృష్ణుని విగ్రహానికి పూల మాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గోపికలు, శ్రీకృష్ణుల వేషధారణలో వచ్చిన విద్యార్థులతో కలిసి చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అంగరంగ వైభవంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక బృంద నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను తెలిపారు. ప్రతి పండుగ వెనుక మన సంస్కృతి సాంప్రదాయాలు దాగి ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు వాటిలోని గొప్పతనాన్ని గ్రహించి



నుడుచుకోవాలన్నారు. చదువుతోపాటు,మన పెద్దలు పాటించే పద్ధతులు, ఆచారాలను మన నిత్య జీవితంలో ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వపూర్ లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన బత్తిని

మల్యాల , ప్రభాతవార్త:



మల్యాల మండలం సర్వపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న సాయన వేణి లత శ్రీశైలం లబ్ధిదారుని నూతన ఇంటిని చొప్పదండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, ఈ సందర్భంగా, ఎమ్మెల్యే పంపిన కానుకలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమం లో సర్వపూర్ సర్పంచ్ జంగిలి హనుమంతు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నక్క అనిల్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు శనిగరపు తిరుపతి, నూక పల్లి సింగిల్ విండోచైర్మన్ నేరెళ్ల సతీష్‌రెడ్డి,నాయకులు మేక లక్ష్మణ్,ఇట్టిరెడ్డి అంజిరెడ్డి,బండి రవిగౌడ్,బి.వి.రమణ,కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గా మారంపల్లి గంగాధర్ ఎన్నిక

మల్యాల , ప్రభాతవార్త:



మల్యాల మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షునిగా నూకపల్లి మాజీ సర్పంచ్ మారంపల్లి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,శుక్రవారం మండల కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో జిల్లా నాయకులు దుమాల గంగారం, బెజ్జంగి సతీష్, బోనగిరి కిషన్ ఆధ్వర్యంలో మండ లకమిటీ ఏర్పాటు చేశారు, ఈ మేరకు, అధ్యక్షులు గా గంగాధర్ తో పాటుఉపాధ్యక్షుడిగా పోతారం కు చెందిన బెజ్జంకి రాజశేఖర్, మ్యాడ్డంపల్లికి చెందిన తడగొండ రవి ఎన్నిక య్యారు, కార్యక్రమంలో నక్క రాజయ్య, మునుగురి అజయ్, ముప్పారపు రవీందర్,సిద్దంకి లింగయ్య తో పాటు వివిధ గ్రామాల కమిటీసభ్యులు పాల్గొన్నారు,

సరస్వతి విద్యానికేతన్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తంగళ్లపల్లి,ప్రభాతవార్త.



తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో కనువిందు చేశారు.విద్యార్థులు కోలహాలంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్,ప్రిన్సిపాల్ పూర్ణిమ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలానికి చెందిన కవ్వంపల్లి సమత సుదీర్ఘకాలంగా మైగ్రేన్ తలనొప్పితో బాధపడుతూ ఉండడం తో సంబంధిత విషయాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం కోసం ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల ఎల్ఓసి ను బంధువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శుక్రవారం రాత్రి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బాల గోపాల స్వామి వారికి పంచామృత అభిషేకాలు, సహస్రనామ, తులసి అర్చన, ఊయల సేవ తో పాటు ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలలో భక్తులు ఆనందోత్సవాలతో పాల్గొన్నారు,కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ తోపాటు అధికారులు పాల్గొన్నారు,

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలం లో ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని నాగం పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన చిన్నారుల శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ తో ఉట్టి కొట్టించే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు వేసిన కృష్ణుడు, గోపికల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంధ్యా డపు శ్రీనివాస్, ఏఏపీసి చైర్మన్ భవ్య శ్రీ, ఉపాధ్యాయులు సతీష్ శ్రీనివాస్ విజయ శ్రావ్య శృతి ప్రశాంతి లతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

ఆర్నకొండ ప్రభుత్వ పాఠశాలకు ఫ్రిడ్జ్ బహుకరణ

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు శుక్రవారం గంగాధర గోపికృష్ణ జ్ఞాపకార్థం అతని తల్లిదండ్రులు పదివేల రూపాయల విలువ కలిగిన ఫ్రిడ్జ్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ భూమయ్య, వార్డు సభ్యులు గంగాధర పద్మ కుమార్, మండల యాదవ సంఘం అధ్యక్షులు రా పెళ్లి ఐలయ్య యాదవ్ తోపాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు వేగవంతం

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో స్వాతంత్ర సమర యోధులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాట్లను గౌడ కులస్తులు వేగవంతం చేశారు. ఈ మేరకు గ్రామంలో ముస్తాబు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రాంతానికి తీసుకువచ్చి మిద్దపై నిలబెట్టే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయానికి సెల్ సిగ్నల్స్

టవర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇకపై సెల్ ఫోన్ సిగ్నల్ సమస్య తీరనుంది, కొండపైన ఉన్న శ్రీ స్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల తోపాటు అధికారుల సైతం సెల్ సిగ్నల్ సమస్య తో తీవ్ర అసౌకర్యానికి గురవుతుండగా, మెరుగైన నెట్వర్క్ అందుబాటులో తీసుకురావడానికి ఇండస్ టవర్స్ ఆధ్వర్యంలో నూతన టవర్ ఏర్పాటు చేశారు, ఈ మేరకు శుక్రవారం టవర్ నెట్వర్క్ సేవలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, దీంతో వివిధ ప్రాంతాల నుండి కొండగట్టుకు వచ్చే భక్తులకు స్థానిక అధికారులకు కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు, కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనారెడ్డి, ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి,ఇండస్ టవర్స్ ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

కాంగ్రెస్-బీఆర్ఎస్ పోటాపోటీ నిరసనలు

- ఆది శ్రీనివాస్‌పై చల్మెడ మాటల తూటాలు
- రెండున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే ఎత్తులకు పైఎత్తులు

వేములవాడ,ప్రభాతవార్త:

వేములవాడ నియోజకవర్గంలో రాజకీయ వేడి క్రమంగా పెరుగుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో తమ బలాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్‌పార్టీకి చెందిన ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మధ్య మాటల యుద్ధం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు వెయ్యి రోజుల పాలన దిశగా సాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతూ నిరసనలకు దిగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. దీంతో వేములవాడలో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది.

బీఆర్ఎస్ విమర్శలకు పదునుపెట్టిన చల్మెడ



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా చేసుకుని ఆందోళనలు చేపడుతున్నారు. స్థానికంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పనితీరుపైనా ఆయన విమర్శలు చేయడంతో ఇరువర్గాల మధ్య రాజకీయ దూరం మరింత పెరుగుతోంది.

దీటుగా స్పందిస్తున్న కాంగ్రెస్:

బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతలు కూడా అదే స్థాయిలో స్పందిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, పాలన తీరును ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగుతున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తున్నారని, పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి.

ఎన్నికలకు ముందే రాజకీయ వ్యూహాలు?



ప్రస్తుతానికి అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్లకు పైగా సమయం ఉన్నప్పటికీ వేములవాడలో మాత్రం రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ప్రజా సమస్యలపై నిరసనలు, భారీ ర్యాలీలు, సభలు, మీడియా సమావేశాలు, పరస్పర విమర్శలతో రెండు పార్టీలు తమ రాజకీయ ఉనికిని బలంగా చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంలో పోటీ మరింత రసవత్తరంగా ఉండే అవకాశాలున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. దీంతో ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పార్టీ బలాబలాలను అంచనా వేసుకుంటూ నాయకులు తమ కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది.

మాటల యుద్ధం..మైదానంలో పోరు :

ఒకవైపు అధికార కాంగ్రెస్ అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుంటుండగా, మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలును రాజకీయ అస్త్రంగా మలుచుకుంటోంది.దీంతో ఆది శ్రీనివాస్-చల్మెడ లక్ష్మీనరసింహారావు మధ్య మాటల యుద్ధం రాబోయే రోజుల్లో మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పోటాపోటీ నిరసనలతో వేములవాడ రాజకీయాలు వేడెక్కగా,ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ ఈ పోరు ఏ స్థాయికి చేరుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత పరిణామాలను చూస్తే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా రాజకీయ ఎత్తులకు మాత్రం ఇప్పటి నుంచే పైఎత్తులు మొదలయ్యాయనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

బీజేపీది మరో దారి.. మోదీ మంత్రంతో ప్రజల్లోకికాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య పోటాపోటీ నిరసనలు, పరస్పర విమర్శలతో వేములవాడ రాజకీయాలు వేడెక్కుతున్నప్పటికీ బీజేపీ నేతలు మాత్రం రెండు పార్టీల వైఖరిని పెద్దగా పట్టించుకోకుండా తమదైన రాజకీయ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ.. బీజేపీ నేతలు మాత్రం కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అనే సంకేతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు మోదీ పాలన, కేంద్ర ప్రభుత్వ



పథకాలు, దేశ అభివృద్ధి వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ -బీఆర్ఎస్ రాజకీయ పోరాటం సాగుతుంటే.. తాము ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడంలోనే నిమగ్న మవుతున్నాయని,తాము మాత్రం భవిష్యత్ రాజకీయాలపై దృష్టి సారిస్తున్నామని బీజేపీ నేతలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. రెండు పార్టీల మధ్య జరుగుతున్న రాజకీయ పోరును తమకు అనుకూలంగా మలుచుకుని, వచ్చే ఎన్నికల్లో బీజేపీని ప్రత్యామ్నాయంగా నిలబెట్టాలన్నదే కమలనాథుల వ్యూహంగా కనిపిస్తోంది.దీంతో వేములవాడలో ప్రస్తుతం కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య ప్రత్యక్ష పోరు..బీజేపీ మాత్రం మూడో ప్రత్యామ్నాయంగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తుండటంతో నియోజకవర్గ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి.

విద్యుత్ ప్రమాదాల నివారణకే ప్రాధాన్యత

వేములవాడ రూరల్‌లో ట్రాన్స్ ఫార్మర్లకు రీఎర్తింగ్ పనులు

వేములవాడ రూరల్ ,ప్రభాత వార్త:



గ్రామీణప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాల నివారణతో పాటు వినియోగదారులకు అంతరాయం లేని, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడమే లక్ష్యంగా వేములవాడ రూరల్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ప్రత్యేక పనులు చేపట్టారు. ఇందులో భాగంగా వేములవాడ రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవంతి ఆదేశాలు మరియు సూచనల మేరకు క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. సెక్షన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ఎర్తింగ్ వ్యవస్థను అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలిస్తున్నారు.ఈ పనుల్లో భాగంగా అసిస్టెంట్ హెల్పర్ దేవరాజ్, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్ మెన్ వెంకటేశ్వర్లు సమక్షంలో దెబ్బతిన్న ఎర్తింగ్‌లను గుర్తించి వాటిని



తక్షణమే పునరుద్ధరించడంతో పాటు, అవసరమైన చోట్ల సరికొత్త ఎర్తింగ్ ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టారు.ట్రాన్స్ ఫార్మర్లకు సమర్థవంతమైన ఎర్తింగ్ వ్యవస్థ ఉండటం ద్వారా ఆకస్మిక విద్యుత్ లోపాల నుంచి రక్షణ లభిస్తుందని అధికారులు తెలిపారు. దీనివల్ల విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని, అలాగే ట్రాన్స్ ఫార్మర్లు, విలువైన విద్యుత్ పరికరాల భద్రత మెరుగుపడుతుందని వివరించారు.రూరల్ సెక్షన్ పరిధిలోని అన్ని అనుబంధ గ్రామాల్లో ఈ రీఎర్తింగ్ పనులను ఒక ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బూరుగుపల్లి గ్రామ ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త :



ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని బూరుగుపల్లి గ్రామ ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నిరంతరం ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిశుభ్రంగా గ్రామాన్ని ఉంచేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు దోమల ఫాగింగ్ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలలో నీరు విలువ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధం పై ప్రజలు అవగాహనతో వ్యవహరిస్తే దోమల వ్యాప్తిని మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య తెలిపారు.

వేములవాడ వార్త

రాజన్న ఆలయంలో అగ్నిమాపక మాక్ డ్రిల్

ప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ అలయమైన భీమేశ్వర దేవాలయ ఆవరణలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం అగ్నిమాపక మాక్ డ్రిల్ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా భీమేశ్వర స్వామి వసతి గృహం వద్ద డీఈ రామ్ కిషన్ రావు ఆధ్వర్యంలో సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు.లడ్డూ తయారీ కేంద్రం, నిత్యాన్నదాన సత్రం, విద్యుత్ విభాగం, ఎస్‌పీఎఫ్, హోంగార్డులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కార్యక్రమం లో పాల్గొన్నారు. గ్యాస్ సిలిండర్ లీకేజీ, వంట నూనె మంటలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు డెమో ద్వారా వివరించారు.గ్యాస్, నూనె మంటలపై నీళ్లు పోయకూడదని, పొగకమ్ము కున్నప్పుడు నేలకు దగ్గరగా ఉండి సురక్షితంగా బయటకు రావాలని తెలిపారు. ప్రమాద సమయంలో భయాందోళనకు గురికాకుండా భక్తులను ఎగ్జిట్ ద్వారాల వైపు తరలించాలని సూచించారు. అత్యవస ర పరిస్థితుల్లో 101 లేదా 112కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

న్యాయవాది చావ కిషోర్ కు నివాళి

నివాళులర్పించిన బీసీ నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



ప్రముఖ న్యాయ వాది చావ కిషోర్ కు బీసీ సంఘాల నాయకులు దశ దినకర్మ సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ న్యాయవాది లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా అనేక సేవలు సమాజానికి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హలో రెడ్డి చలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ

చందుర్తి : ప్రభాతవార్త



హలో రెడ్డి...చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణ రెడ్డి అన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని.రెడ్ల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 8 వ తేదీన ధర్నా చౌక్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా పోస్టర్ ను జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నరెడ్ల రాఘవ రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, బద్దం తిరుమల్ రెడ్డి, పూడూరి ప్రశాంత్ రెడ్డి, దూది శ్రీనివాస్ రెడ్డి, దారం బాల్ రెడ్డి,పూడూరి జీవన్ రెడ్డి, దారం రాజభూపాల్ రెడ్డి,ఏరెడ్డి రాజిరెడ్డి,అన్ని గ్రామాల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

బోయినిపేట ప్రాంతాన్ని విస్మరిస్తున్న విద్యుత్ అధికారులు

సమస్యలు పరిష్కరించకుంటే విద్యుత్ ఆఫీసు ముట్టడిస్తాం
కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధిలోని బోయిని పేట ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారులు నెలల పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్త నట్టు వ్యవహారస్తున్నరని మున్సిపల్ ఆరోవార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని తాము కోరగా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను తొలగించి నిర్మాణ పనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ అధికారులపై ఉందన్నారు.బోయిని పేట లోని కొన్ని వాడల్లో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు చిమ్మచీకటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోందని ఆమె అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రాత్రి వేళల్లో బయటకు రావడానికి భయపడుతున్నారని తెలిపారు. చీకటి కారణంగా విషపూరితమైన పాములు, ఇతర ప్రాణుల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు విరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయని, మరికొన్ని చోట్ల పాత ఇనుప స్తంభాలు ఉండటంతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. వర్షాలు, ఈదురుగాలులు, గాలిదుమారాల సమయంలో బలహీనంగా ఉన్న స్తంభాలు విరిగిపడితే పెద్ద ప్రమాదం జరిగి అధిక ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సమస్యను నిరక్ష్యం చేయడం సరికాదన్నారు. బోయిని పేట కు వెళ్లే ప్రధాన రహదారి అయిన పాత కట్టపై విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రహదారి మొత్తం చీకటిగా మారుతోందని తెలిపారు. ఈ మార్గంలో నిత్యం అనేక మంది ప్రజలు ప్రయాణిస్తుంటారని, సరైన వెలుతురు లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.బోయినపేటలో విద్యుత్ సమస్యలు ఒక్కరోజులో ఏర్పడినవి కాదని, చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శ్రీలతక్రాంతి అన్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశాల్లో అధికారులు ఇకనైనా నిరక్ష్య వైఖరిని వీడి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బోయిని పేట ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఇంకా నిరక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగిస్తామని, అవసరమైతే నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు కలిగే పరిస్థితులు ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆమె కోరారు.

నాగినేని జగన్ మోహన్ రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ముత్తారం, ప్రభాతవార్త:

ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన కరీంనగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావును మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాగినేని జగన్ మోహన్ రావు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ముత్తారం మండల బీ ఆర్ ఎస్ పార్టీ



అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ, ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు తదితరులున్నారు.

మహాలక్ష్మి దేవాలయం వద్ద మొక్కల పంపిణీ

మంథని ప్రభాత వార్త :



మంథని మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద శుక్రవారం

మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరి రక్షణలో భాగంగా స్థానిక ప్రజలకు, భక్తులకు మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పచ్చ దనం పెంపొందించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. అలాగే భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, జంభోజు శ్రీమతి, పెంటరి రాజు , స్థానిక ప్రజలు, భక్తులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీధర్ బాబు దక్కనున్న మున్సిపల్ శాఖ..!

-అధిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్

మంథని ప్రభాతవార్త : రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో భాగంగా కీలక మున్సిపల్ శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించినట్లు తెలిసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకున్నానంతరం శాఖల మార్పులు కూడా ఉంటాయని ప్రకటించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ శాఖను అన్ని విధాలుగా అనుభవం ఉన్న మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే



రానున్న రెండు సంవత్సరాలు రాష్ట్రంలో మున్సిపల్ శాఖను ఆదర్శవంతంగా నిర్వహించనున్నట్లు అధిష్టానం భావిస్తుంది. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. మెట్రో నగరాలతో పాటు జిల్లా కేంద్రాలు పట్టణాలు మొదలైనవి మున్సిపల్ శాఖ పరిధిలోకి రావడంతో అభివృద్ధి వేగవంతంగా అయ్యే అవకాశం ఉంటుందని అధిష్టానం భావిస్తుంది. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే నమ్మకస్తుడైన మంత్రి శ్రీధర్ బాబుకు అదనంగా మున్సిపల్ శాఖను ముఖ్యమంత్రి కేటాయించనున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అడవీ శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి దంపతుల కుమారుడు జయప్రకాష్ ప్రసన్న వివాహ వేడుకలు హుజూరాబాద్‌లోని మధువని గార్డెన్స్‌లో శుక్రవారం జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్



పార్టీ నాయకులు పాల్గొన్నారు. మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందంతోపాటు పలువురు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట తాటిపాముల శంకర్, నూనెటి కృష్ణ, అల్లం కుమార స్వామి, రాంరాజయ్య, గాదం శ్రీనివాస్, సర్పంచ్‌లు తదితరులున్నారు.

మంథని వార్త



క్రీడల్లో గెలుపోటములు సహజం

ఏరియా నాణ్యత విభాగాధిపతిఆసిఫ్ యాసిన్

రామగిరి ప్రభాతవార్త:



క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ1, ఓసీ2, ఏ.ఎల్.పి వివిధ విభాగాల క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నాగులమ్మను దర్శించుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

రామగిరి ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొయ్యూరు వద్దగల నాగులమ్మ ను శుక్రవారం రామగిరి మండల బిఆర్ఎస్ శ్రేణులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులమ్మ చల్లగా చూడు తల్లి అని వేడుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. నాగులమ్మను దర్శించుకున్న వారిలో మాజీ మండల రైతు కన్వీనర్ మేదరవేన కుమార్ యాదవ్, చేలకల జవహర్, నాగుల శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, పుప్పాల గట్టయ్య పాల్గొన్నారు.

శ్రేష్ఠ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మంథని ప్రభాతవార్త :



కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మంథని పట్టణంలోని శ్రేష్ఠ కిడ్స్ స్కూల్ లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.పిల్లలు కృష్ణుని, గోపికల వేశాధారణలో వచ్చి ఉట్టి ని కొట్టే వేడుకలు నిర్వ హించారు .విద్యార్థుల ఆటపా టలతో పాఠశాలను పండగ వాతా వరణం చేశారు.ఈ వేడుకలలోనే పిల్లలకు బ్యాడ్జెస్, బహుమతులు అందించారు.ఈ వేడుకలలో కరెస్పాండెంట్ సిరిపురం క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ సిరిపురం బిందు, టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:

ఆలయాల నిర్మాణంలో గ్రామ ప్రజలందరూ ఐక్యంగా భాగస్వాములు కావాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరారు. మండలంలోని రాంభద్రునిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. మంత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. తాను కూడా తనవంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. అందరి భాగస్వామ్యంతో ఇది మన గుడి అనే భావన కలుగుతుందని, ఐక్యతతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణానికి కృషి చేస్తున్న గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. స్థానిక సర్పంచ్ కాసవేణి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి కాసుగంటి



రాజేందర్ రావు,నాయకులు ఓరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, మందపల్లి అంజయ్య, పూసాల తిరుపతి, పల్లె లింగారెడ్డి,ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను శ్రీకృష్ణుని వేషధారణలో అందంగా అలంకరించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.మండల కేంద్రంలో శ్రీ మల్లిఖార్జున స్వామి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవ సంఘం కార్యాలయం నుంచి శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహంతో ఒగ్గు కళాకారుల విన్యాసాలు, డీజే చప్పుళ్లు, యువతీ యువకుల నృత్యాల నడుమ శ్రీ కృష్ణుని వేషధారణలో ర్యాలీగా బస్టాండ్ వరకు చేరుకున్నారు.అనంతరం శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లోక కళ్యాణం కోసం శ్రీకృష్ణుడు అవతరించాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు సంధవేణి గంగన్న, యాదవ్ ఉపాధ్యక్షుడు సందవేణి సతీష్, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్ , కోశాధికారి కాలువ కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం , మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్ , స్థానిక యాదవ వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్ , కాల్వ మధు ,ఆవుల చందు, యూత్ సభ్యులు కాల్వ శ్రీనివాస్,మహేష్, కిట్టు, తిరుపతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త.



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ధర్మపురి మండలం,దమ్మన్నపేట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో యాదవ కుల సంఘం బాధ్యులు శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి తండ్రి భూపతిరెడ్డి ఇటీవల మృతి చెందగా కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ శుక్రవారం పరామర్శించారు.అంతే కాకుండా కందికట్కూర్ గ్రామములో తూటి పర్శరాం తండ్రి శ్రీహరి ఇటీవల మరణించగా వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ కమీషన్ సభ్యుడు ఒరుగంటి ఆనంద్,జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త.



శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో అలరించగా, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి మాట్లాడుతూ పండగలు సంస్కృతి పై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండేలా వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

చలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రెడ్డి సంఘము ఆధ్వర్యంలో చలో ఇందిరా పార్క్ పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి, గ్రామాల రెడ్డిసంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘము అధ్యక్షులు మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ, రెడ్ల సమస్యలు తీర్చాలని ఈనెల 8వ తేదీన ధర్నా చౌక్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మండల రెడ్డి బ్నాధవ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొనమంత్రి


ఎండపల్లి ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.నూతన ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు వినతి

ధర్మపురి, ప్రభాతవార్త:



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర డిగ్రీ, పీజీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ తీర్మానం మేరకు నవోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సంగోజు అంజయ్య, శ్రీచైతన్య డిగ్రీ కళాశాల పి. లింగమూర్తి, సాధన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఈ. తిరుపతి శుక్రవారం మంత్రిని కలిసి ఫీజు బకాయిల సమస్యను వివరించారు.ఈ బకాయిల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కళాశాలలకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం డిగ్రీ కళాశాలల సమస్యల పట్ల సానుకూలంగా ఉందని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పోచమ్మ దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని గుండయ్యపల్లెలో నూతనంగా నిర్మించనున్న పోచమ్మ దేవాలయ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ సహాయ సహకారాలతో భక్తుల ఆకాంక్ష మేరకు ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. ఆలయం త్వరగా పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని, అమ్మవారి ఆశీస్సులతో గుండయ్యపల్లె ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్టాక్ రాదు...బుక్ కాదు

- రైతులకు యూరియా కష్టాలు
- బుకింగ్ యాప్‌తో ఆపసోపాలు
- స్టాక్ ఉంటేనే బుకింగ్ ప్రక్రియ
- సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు
- సులభతర విధానం మేలు



కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :

సాగు పనులు ఊపందుకున్న సమయంలో యూరియా కోసం రైతులు



పడుతున్న కష్టాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. యూరియా పంపిణీని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ బుకింగ్ విధానం కొందరు రైతులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన లేని రైతులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు.

● రైతులకు యూరియా కష్టాలు

గతంలో రైతులు వారికి కావాల్సిన యూరియా, ఇతరత్ర వ్యవసాయ సంబంధించిన మందులు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల నుండి గాని, ఫర్టిలైజర్ దుకాణల నుండి కానీ నేరుగా కొనుగోలు చేసేవారు. ఎప్పుడు అవసరం వచ్చిన నేరుగా ఆయా కేంద్రాల నిండి కొనుగోలు చేసే విధానం సులుగా ఉండేది. ఆన్లైన్ విధానం వల్ల ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. యూరియా బస్తాలు సంపాదించడం రైతుకి ఒక పరీక్ష గా మారింది.

●బుకింగ్ యాప్‌తో ఆపసోపాలు

యాప్ డౌన్‌లోడ్ చేయడం, రిజిస్ట్రేషన్, ఆధార్, పట్టాదారు పాస్‌బుక్ వివరాలు నమోదు చేయడం, ఓటీపీ పొందడం వంటి ప్రక్రియలు కొంతమంది రైతులకు కష్టంగా మారుతున్నాయి. రైతులు స్మార్ట్‌ఫోన్ లేకపోవడం, యాప్ వినియోగం తెలియక పోవడం, ఓటీపీ ఆలస్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇదంతా ఒకేత్తయితే, సర్వర్ సమస్య మరొక ఎత్తు.

●స్టాక్ ఉంటేనే బుకింగ్ ప్రక్రియ

యూరియా కొనుగోలు కేంద్రాలలో స్టాక్ ఉంటే తప్ప బుకింగ్ చేసుకునే అవకాశం లేకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఫర్టిలై జర్ బుకింగ్ యాప్‌లో ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వల వివరాలు కనిపించవు. కానీ స్టాక్ ఉన్నప్పుడే మాత్రమే రైతులు బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. తమకు అత్యవసరంగా యూరియా అవసరమైన సమయంలో యాప్‌లో స్టాక్ కనిపించకపోతే బుకింగ్ చేసుకోలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. స్టాక్ ఎప్పుడు వస్తుందో తెలియక పదేపదే యాప్‌ను పరిశీలించాల్సి వస్తోందని రైతుల వారి కుటుంబ సభ్యులు రాబోతున్నారు .

●సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు

సాంకేతిక పరిజ్ఞానం, చదువు తక్కువగా ఉన్న రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవడానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇంట్లో పిల్లలు లేదా ఇతరులు అందుబాటులో లేకపోతే బుకింగ్ చేయడం మరింత కష్టమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు కూడా తోడైతే పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. యాప్‌ను వినియోగించలేని రైతుల కోసం ప్రభుత్వం మీ సేవా కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. రైతులు మీ సేవా కేంద్రానికి వెళ్లి ఆపరేటర్ సహాయంతో బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. కానీ వ్యవసాయ పనులను వదిలి మీ సేవ కేంద్రాల దగ్గర రైతులు పాడిగాపులు కాయడం కూడా ఇబ్బందిగా ఉంది.

●సులభతర విధానం మేలు

యూరియా పంపిణీలో పారదర్శకత, అక్రమాల నియంత్రణ కోసం సాంకేతిక విధానాలను తీసుకురావడం మంచిదేనని, అయితే ఆ విధానం రైతులకు భారంగా మారకూడదని అన్నదాతలు అంటున్నారు. యాప్‌లో స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు కచ్చితంగా అప్‌డేట్ చేయడంతో పాటు, స్మార్ట్ ఫోన్ లేని రైతులకు గ్రామస్థాయిలో ప్రత్యామ్నాయ బుకింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. యాప్ రైతుకు సౌకర్యంగా ఉండాలి కానీ యూరియా పొందేందుకు మరో అడ్డంకిగా మారకూడదని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గరిబోళ్ల.. సింగరేణి రైలుబండికి 50ఏళ్లు పూర్తి..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



ఆనాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో కోల్‌బెల్ట్ (సింగరేణి) గనుల ప్రాంతంలో ఉద్యోగాలు నిర్వహిం చేవారు వేల సంఖ్యలో ఉండగా, అంతకుమించే ఇతర వ్యాపారాలు చేసుకుని జీవించే వారి కోసం ఆనాటి దివంగత కేంద్ర కార్మిక శాఖ మంత్రి గుడిసెల వెంకటస్వామి అప్పటి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 50ఏళ్ల క్రితం సింగరేణి రైలుబండిని ఖాజీపేట నుండి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు నడిపేందుకు ఏర్పాట్లు చేసి 1976 సెప్టెంబర్ 2వ తేదిన స్టీం బొగ్గు ఇంజన్‌తో నడిచే రైలుబండిని ప్రారంభించి 50ఏళ్ల పూర్తయింది. అప్పటికే ఖాజీపేట నుండి నాగాపూర్ వరకు పాసింజర్ రైలుబండి నడిచేది. ఈ రైలుబండ్లు కేవలం గరిబోళ్ల రైలుబండ్లుగా పేరుగాంచాయి. ప్రయాణికులతో పాటు ఈ రైలుబండ్లలో ఆ కుటుంబాలకు నెలకు సరిపడ బియ్యం బస్తాలు, మిరపకాయల బస్తాలు, ఇస్తారాకుల కట్టలు, చింతపండు లాంటి వస్తువులను ఖాజీపేట నుండి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు సింగరేణిలో కార్మికులుగా పనిచేసే కుటుంబాలు రామగుండం, గోదావరిఖని, మంచిర్యాల, రవీంద్రఖని, మందమర్రి, బెల్లంపల్లి, గోలేట్, ఆసిఫాబాద్, రేచిన్, సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు వేలాది మంది కార్మికులు ఈ ప్రాంతం నుండి సింగరేణి రైలుబండిని నాటి నుండి నేటి వరకు గరిబోళ్ల పుష్పక విమానంలా ఉపయోగించు కుంటున్నారు. రాను రాను ఈ రైలుబండిని భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) నుండి ఇప్పుడు బలార్షా వరకు రైలుబండిని పొడగించారు. నాటి నుండి నేటి వరకు పేద ప్రజలు నచ్చి, మెచ్చిన పాసింజర్ రైలుగా ఈ రైలు కొనసాగుతున్నది. ఆనాటి నుండి నేటి వరకు భద్రాచలం నుండి బాలార్షా వరకు ఉన్న వందకు పైగా చిన్న చితక అన్ని రైల్వే స్టేషన్‌లలో ఈ బండి ఆగుతుంది. అందరిని మోసకస్తుంది. ఆనాడు స్టీం బొగ్గు ఇంజన్‌తో ప్రారంభమైన ఈ రైలు బండి కొంత కాలం డిజీల్ ఇంజన్‌తో నడువగా, 20ఏళ్లుగా విద్యుత్ ఇంజన్‌తో పరుగులు తీస్తున్నది. ఒక తరానికి గుర్తుండిపోయిన ఏకైక రైలుబండి తెలంగాణ ప్రాంతంలో సింగరేణి ఫాస్ట్ పాసింజర్‌గా అటు రైల్వే శాఖలో, ఈ ప్రాంత తెలంగాణ ప్రజల్లో రైల్వే శాఖకు కొట్లాది రూపాయలు సంపాదించి పెడుతూ, పేదలు అతితక్కువ రైలు చార్జీలతో ప్రయాణించే ఏకైక రైలుబండి ఈ సింగరేణి ఫాస్ట్ పాసింజర్ చరిత్రలో నిలిచిపోయింది. నేటికి ఈ రైలుబండిని ప్రవేశపెట్టిన గుడిసెల వెంకటస్వామి చిరస్థాయిగా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఆయన రాజకీయ వారసులుగా నేడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా వివేక్ వెంకటస్వామి ఇదే పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గుడిసెల (గడ్డం) వంశీకృష్ణ, వెంకటస్వామి పెద్ద కుమారుడు మాజీ కార్మిక మంత్రి గడ్డం వినోద్ కుమార్‌లు ఈ రైలుబండి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి గుడిసెల వెంకటస్వామి కుటుంబానికి నాటి నుండి నేటి వరకు వెంకటస్వామి కుటుంబానికి వెన్నుదన్నుగా ప్రజలు నిలుస్తున్నారు. సింగరేణి రైలుబండి తెలంగాణ ప్రాంతంలో సూర్యచంద్రులు ఉన్నంత కాలం చరిత్ర పుటలు చెరగనంత కాలం గరిబోళ్ల రైలుబండిగా చిరకాలం కొనసాగాలని మనందరం ఆశిద్దాం.

అన్ని కుల సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి

◆ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని ఉప్పరిపేట్ ప్రాంతంలో వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 3 లక్షల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘ భవనంలో బోరు మోటార్ ఏర్పాటు పనులకు ఆయన ప్రత్యేకంగా భూమి పూజ నిర్వహించారు.అనంతరం స్థానిక హనుమాన్ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ ప్రజల సుభిక్షం కోసం ప్రార్థించారు.పట్టణంలో అన్ని కుల సంఘాల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నారని, మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్లు సరిత రమేష్ రావు,దుమాల రాజ్ కుమార్,గిరిధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు,సంఘం అధ్యక్షుడు భగవంత రావు,నాయకులు దామోదర్ రావు,బాలే శంకర్,రమణ రావు, ఆనంద్ రావు,రాజేశ్వర్ రావు,ప్రవీణ్ రావు,డీఈ మిలింద్,ఏఈ విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రంగపేట అభివృద్ధికి రూ.II లక్షలు..
రూ.56 లక్షలతో ఫార్మేషన్ రోడ్డు ప్రారంభం

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



సారంగాపూర్ ప్రభాతవార్త: మండలంలోని రంగపేట గ్రామంలో రూ.11 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అలాగే రూ.56 లక్షల వ్యయంతో నిర్మించిన రంగపేట-ఆలూరు వయా బతుకమ్మకుంట ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించారు.అనంతరం రంగపేట గ్రామానికి చెందిన బోయిని పల్లవి-మల్లేష్, బెక్కం అనిత-శ్రీనివాస్ కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని నూతన గృహాలను ప్రారం భించారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి చీరలను కానుకగా అం దజేశారు. కొనాపూర్ గ్రామంలో దొంగరి గంగవ్వ-శంకర్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలోనూ పాల్గొని చీరను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దళితులకు 909 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సారంగాపూర్ మండలానికి మొత్తం 483 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో 120 ఇళ్లు దళితులకు, 45 ఇళ్లు గిరిజనులకు మంజూరు చేసినట్లు వెల్లడించారు.రంగపేట వడ్డెర కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. డీ53 కెనాల్‌కు పైపులైన్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.పెంబట్ల-కొనాపూర్ బ్రిడ్జి విషయంలో గతంలో మంత్రిగా పనిచేసిన సీనియర్ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. రూ.3 కోట్లతో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి కాంట్రాక్టర్‌కు బకాయిలను సైతం చెల్లించామని తెలిపారు. కొంత రోడ్డు పని పెండింగ్‌లో ఉందని, దానిని కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేస్తోందని, గొడన్నలకు రక్షణగా కాటమయ్య రక్షణ కిట్లను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ ఏదుల శేఖర్, ఎంపీడీవో నీరజ, ఎంపీవో సలీమ్, ఉపసర్పంచ్ నరేష్, పాక్స్ చైర్మన్ గురునాథ మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మల్లేశం, శేఖర్ గౌడ్, కోల శ్రీనివాస్, సర్పంచులు సొల్లు సురేందర్, అరుణ శేఖర్, రాధా రాజు, మేకల శేఖర్, మాధవి బాపిరాజు, జ్యోతి శ్రీనివాస్, రుశేంద్ర శంకర్ రెడ్డి, డీఈ మిలింద్, ఏఈలు విశ్వేందర్, తిరుమల, గ్రామ నాయకులు తిరుపతి, సదానందం, చంద్రయ్య, వేణు, వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షుడు నాంపల్లి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా మోకు దెబ్బజిల్లా నూతన కార్యవర్గ ప్రకటన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాలలో గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ జిల్లా,మండల,గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్సా గౌడ్,రాష్ట్ర కార్యదర్శి రాగుల సిద్ధిరాములు గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.గీత కార్మికులు,గౌడ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న వారి సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకునే లక్ష్యంతో ఈ నూతన కమిటీలను నియమించినట్లు వారు తెలిపారు.ఈ నియామకాల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా రాగుల పరుశురాం గౌడ్,జిల్లా యువజన అధ్యక్షుడిగా బుర్ర ప్రవీణ్,జిల్లా అధ్యక్షురాలిగా బాలస్వామి సౌజన్య,జిల్లా మహిళా కార్యదర్శిగా గొల్లపెల్లి సంధ్యారాణిలను ఎంపిక చేసినట్లు ప్రకటించారు.గీత కార్మికుల సంక్షేమం,గౌడ కులస్తుల హక్కుల పరిరక్షణ కోసం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సభ్యులు అంకితభావంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.భవిష్యత్తులో గీత కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి,వాటి పరిష్కారం కోసం సమష్టిగా పోరాటాలు నిర్వహించాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాసనమండలి ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గౌరవ ఎల్. రమణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ శ్రీ కోరుకంటి రాము ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కోరుకంటి రాము మాట్లాడుతూ, విద్యార్థి నాయకుడిగా కళాశాల యూనియన్ ప్రెసిడెంట్ స్థాయి నుండి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ, ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మన్ మరియు మంత్రిగా ప్రజాసేవలో ముద్ర వేసిన ఎల్. రమణ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలోని అత్యవసర రోగులకు రక్త కొరత లేకుండా సహాయపడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ శిబిరంలో బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ కోరుకంటి రాము, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి,మండల నాయకులు పులి మల్లేశం గౌడ్ మరియు ఆసుపత్రి వైద్య సిబ్బంది, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెలమ సంక్షేమమండలి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:జగిత్యాల పట్టణంలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో సుమారు 100 మంది చిన్నారులు ఉత్సాహంగా శ్రీకృష్ణుని వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విచ్చేసి వేడుకలను ప్రారంభించారు.చిన్నారుల ప్రదర్శనలను తిలకించి వారిని అభినందించారు. ఈ వేడుకల్లో సుమారు 200 మంది సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు,కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు దివాకర్ రావు,కమలాకర్ రావు, సంఘటిత కార్యదర్శులు రవీందర్రావు,ప్రశాంత రావు పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు అనిల్ రావు,ప్రవీణ్ రావు,అజయ్ రావు,సురేందర్ రావు,రాంప్రసాదరావు సురేందర్రావు,సరళ,హరిప్రియ,శీలత తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించి కార్యక్రమంలో క్రియాశీలకంగా పాలుపంచుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు,చిన్నారుల కోలాటాలు పట్టణంలో ఆధ్యాత్మిక శోభను సంతరించాయి.



ఎమ్మెల్సీ ఎల్. రమణ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వాల్మీకి ఆవాసంలో అన్నదానం,పండ్ల పంపిణీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;





తెలంగాణ శాసనమండలి బి ఆర్ ఎస్ పార్టీ ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ 65వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాలలోని శ్రీ వాల్మీకి ఆవాసంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గురువారం సేవార్ధ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ వాల్మీకి ఆవాసంలో ఉండే చిన్నారుల మధ్య ఎమ్మెల్సీ రమణ జన్మదిన వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆవాసంలోని చిన్నారులకు ఒక రోజు భోజన నిర్వహణ ఖర్చులను జగిత్యాల వెలమ సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు విరాళంగా అందజేశారు. అనంతరం బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చిన్నారులకు పండ్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సేవా కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీష్, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావులతో పాటు పార్టీ నాయకులు నవ్వతు రవీందర్, పులి మల్లేశం గౌడ్, చెన్న రాము, వెన్నమనేని కృష్ణారావు, వావిలాల నాగరాజు, ఆడెపు సత్యం, పెండం గంగాధర్, సింహరాజు శ్రీధర్, గాజుల శ్రీనివాస్, పార్టీ శ్రేణులు, ఆవాసం ప్రతినిధులు పాల్గొన్నారు.చిన్నారుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులకు శ్రీ వాల్మీకి ఆవాస ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

22ఏ భూములపై జనసేన నిరసన అర్హులైన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

ఇందిరాపార్క్ ధర్నాచౌకు తరలి వెళ్లిన నాయకులు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో కొనసాగుతున్న అర్హత కలిగిన భూములను వెంటనే ఆ జాబితా నుంచి తొలగించి, భూ యజమానుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి 22ఏ సమస్యతో భూ యజమానులు తమ భూములను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శంకర్‌గౌడ్ అన్నారు. అర్హత ఉన్న భూములను సైతం నిషేధిత జాబితాలో కొనసాగించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జనసేన నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్, రాష్ట్ర నాయకులు మచ్చ సుధాకర్, శ్రీధర్ శర్మ, నల్లా సురేష్‌రెడ్డి, దుంపటి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర వీర మహిళ మండపాక కావ్యశిరీష, చల్లా శివారెడ్డి, జగిత్యాల జిల్లా సీనియర్ నాయకుడు బెక్కం జనార్ధన్, పటాన్‌చెరువు ముఖ్య నాయకుడు ఎడమ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకున్న నునావత్ రాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జగిత్యాల జిల్లా శాఖ వ్యాసపూర్ణిమ, గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించాల్సిన గురువందనం కార్యక్రమం గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపెల్లి ప్రసాద్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా స్థాయి లోగల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేసి మెమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. కోరుట్ల గడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపు, నాణ్యమైన విద్య అందించడం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేస్తున్న విశేష కృషికి దృష్టిలో పెట్టుకుని జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు లుగా ఎంపిక చేసి ఎమ్మెల్యే, డా . సంజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము తపస్ రాష్ట్ర అధ్యక్షులు,వి. రాజశేఖర్ ,జిల్లా శాఖల అధ్యక్ష బోయినపల్లి ప్రసాద్ గారు,ప్రధాన కార్యదర్శి రాజేశం,మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేసి, మెమెంటో, ప్రశంసా పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూనావత్ రాజు మాట్లాడుతూ నిబద్ధతతో పని చేసుకుంటూ పోతే తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని, అవార్డులు మరింత బాధ్యతను, క్రమశిక్షణ ను మెలగాలనే సందేశాన్ని ఇస్తాయని అన్నారు. ఈ అవార్డు కు ఎంపిక చేసిన ప్రదానం చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

అరుదైన రక్త వ్యాధితో బాధపడుతున్న గర్భిణికి ప్రాణదానం

తల్లి, బిడ్డను కాపాడిన యశోద సోమాజిగూడ వైద్యులు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



టీటీపీ అనే అరుదైన రక్త వ్యాధితో బాధపడుతున్న ఐదు నెలల గర్భిణికి యశోద సోమాజిగూడ వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి తల్లి, బిడ్డను కాపాడినట్లు హేమటాలజీ విభాగం డాక్టర్ విక్రమ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో హేమటాలజీ విభాగం డాక్టర్ విక్రమ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూనిజామాబాద్‌కు చెందిన గర్భిణి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆమె ప్లేట్‌లెట్ల సంఖ్య 10 వేలకు, హిమోగ్లోబిన్ 5.5 గ్రాములకు పడిపోయింది. పరీక్షల అనంతరం ఆమెకు టీటీపీ ఉన్నట్లు నిర్ధారించారు.టీటీపీలో చిన్న రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడి ప్లేట్‌లెట్లు తగ్గుతాయి. దీంతో మూత్రపిండాలు, గుండె వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అత్యవసర చికిత్సతో రోగి కోలుకుని, ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారుయశోద సోమాజిగూడలో అరుదైన రక్త వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు ఆధునిక సదుపాయాలతో పాటు ప్లాస్మా ఎక్స్చేంజ్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు

గౌడ హక్కుల పరిరక్షణ ధ్యేయంగా..

వరంగల్ జిల్లా ఇన్చార్జిలుగా శ్రీనివాస్ గౌడ్,రవి గౌడ్.

ఓదెల,ప్రభాతవార్త:



గౌడ్ హక్కుల పరిరక్షణ ధ్యేయంగా గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జాతీయ అధ్యక్షుడు అమరవేణి నరస గౌడ్ అలాగే జనరల్ సెక్రెటరీ సిద్ధ రాములు గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఇన్చార్జిగా నియమితులైన మార్క శంకర్ గౌడ్ అదేవిధంగా వరంగల్ ఇన్చార్జులుగా నియమితులైన పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, బైరి రవిగౌడ్ ల నియామకంపట్ల గౌడ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అన్వర్‌ను సన్మానించిన ఉపసర్పంచ్

రామగిరి ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎస్.ఎస్. అన్వర్ మరోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్ అన్వర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రఫిక్ సోహెల్ మాట్లాడుతూ.. అన్వర్ భాయ్ మరోసారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులందరినీ కలుపుకొని ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇక్బాల్, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, మైనారిటీ నాయకులు యూసఫ్ లల్లు, నజీబ్, ముజాహిద్, ఇక్బాల్, సద్దాం, నిజాం, అఫ్రోజ్, షోయబ్, ఇర్ఫాన్, మోలానా అలీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. చిన్నారులు, కృష్ణుడు, గోపికల వేష ధారణలో అలరించారు. గ్రామాల్లోని ప్రదాన కూడళ్ళల్లో ఉట్టికొట్టె కార్యక్రమం లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్నేహితుని కుమారుడు మృతి చెందడంతో ఆర్థిక సాయం

తుంగతుర్తి . సెప్టెంబర్ 4. ప్రభాత వార్త:



స్నేహితుడి కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శుక్ర వారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి చిత్రప టానికి పూల మాలవేసి నివాళు లర్పించారు.స్నేహితుడి కుటుంబంలో విషాదం నెలకొనడంతో తోటి స్నేహితులు ఆపన్నహస్తం అందించారు. మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గుగులోతు తేజ స్వాతి కుమారుడు భరత్ మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో మృతుడి తండ్రి తేజ తో చిన్ననాటి చదువుకున్న స్నేహితులు స్నేహబంధాన్ని చాటుకుంటూ భరత్ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు బాధ్యతగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుమారుడిని కోల్పోయిన తేజ కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఆర్థిక సహాయంతో పాటు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు పులి గుజ్జు యాకయ్య, చిర్ర దామోదర్, కటికిరెడ్డి సుధీర్, పసుపులేటి అంజయ్య, తునికి కాసిం, చేపూరి శ్రీను, దీకొండ ఎల్లయ్య, గుండా శ్రీను, జక్కుల కొమరయ్య, మల్లయ్య, రమేష్, నాగయ్య, దేవునిగుట్ట తండా సర్పంచ్ స్వాతి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో సింగరేణి సంస్థ విధ్వంసం

-కోర్టు ఆర్డర్ ను తుంగలో తొక్కుతున్న సింగరేణి

యజమాన్యం నష్టపరిహారం చెల్లించిన తర్వాతే

భూములను స్వాధీనం చేసుకోవాలి

-సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్





రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం చందనాపూర్ గ్రామ ఉప్పర్ల కేసారం శివారులోని సర్వే నంబర్ 107 ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులను సింగరేణి సంస్థ ఇబ్బందులను గురిచేస్తూ సాగుచేసిన పంటలను ధ్వంసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా,హఠాత్తుగా సింగరేణి సంస్థ వారు ఆ భూమి వద్దకు వచ్చి ఈ భూమి మాది అని చుట్టూ ట్రెంచ్ కొట్టి మేము వేసుకున్న పంటను చిన్నభిన్నం చేస్తున్నారని ప్రభుత్వానికి సంబంధించిన భూమిని మేము సాగు చేసుకుంటే ప్రైవేట్ సంస్థ అయినా సింగరేణి సంస్థ సాగు చేసుకుంటున్నా పంటను నష్టం చేయడమే కాకుండా మాపై కేసులు పెడతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపించారు.భారత రాజ్యాంగం చట్ట ప్రకారం ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతుల వద్ద నుంచి భూమి తీసుకోవాలంటే వారికి నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే ఆ భూమిలోకి సింగరేణి సంస్థ వారు అడుగుపెట్టాలి. కానీ చట్టాలను తుంగలో తొక్కి ఈ భూమి మాది అనే మొండి వైఖరితో పంట నష్టం చేస్తూ పేద ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. ఈ భూమి మీది అని మీ దగ్గర ఏ పత్రం ఉందని సింగరేణి సంస్థ వారు మమ్ములను అడుగుతున్నారే తప్ప వారి వద్ద ఏ పత్రం ఉందో వారు ఎప్పుడూ ఈ భూమిని తీసుకున్నారో మాత్రం చెప్పడం లేదని ఆరోపించారు. మేము ఇది ప్రభుత్వ భూమి అని ఆర్టిఐ ద్వారా తీసుకున్న పత్రాలను పలుమార్లు వారికి సమర్పించిన పెడచెవిని పెట్టుకుంటూ మా పంటను నష్టం చేయడమే కాకుండా మాపై కేసులు వేయడం మమ్ముల బెదిరించడం ఈ సింగరేణి సంస్థ వారి నైజం. వీరు చేస్తున్న ఆగడాలను తట్టుకోలేకనే మేము న్యాయస్థానాన్ని .జూశి 12794(2021) కోర్టును ఆశ్రయించిన మాకు కోర్టు వీరికి న్యాయం చేయాలని పలుమార్లు వీరికి చెప్పిన వీరు కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ ఇప్పుడు మా భూమినీ పంటని,చిన్నభిన్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసుకుంటున్న రైతులు పెద్ద ఎత్తున అక్కడికి వెళ్లి సింగరేణి వారితో వాగ్వి వాదానికి దిగగా దీనికి సింగరేణి సంస్థ సిబ్బంది వారిని బ్రాయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ..నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూములను స్వాధీనం చేసుకోవాలి.. గత 30 సంవత్సరాలుగా తమ జీవధారణమైన భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న రైతుల భూముల్లో సింగరేణి సంస్థ విధ్వంసం సృష్టించడం అన్యాయమని నష్టపరిహారం చెల్లించిన తర్వాతే ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్నా రైతులకు ఏ విధంగా పరిహారం చెల్లిస్తున్నారో అదేవిధంగా ఇక్కడి రైతులకు కూడా అదే విధంగా నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటివరకు సింగరేణి సంస్థ ప్రభుత్వ భూములకు ఇచ్చిన విధంగా నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించి ఈ పేద రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు

విపక్షాల విమర్శలు పట్టి బూటకం

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు

చొప్పరి సదానందం, కాంగ్రెస్ నేత నూనేటి కృష్ణ



ముత్తారం, ప్రభాతవార్త: అభివృద్ధిని ఓర్వలేకనే బీ ఆర్ ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నూనేటి కృష్ణ మండిపడ్డారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గురువారం జరిగిన బీ ఆర్ ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం, రైతు నిరసన కార్యక్రమంలో పుట్ట మధు మాట్లాడిన తీరు ఆయన రాజకీయ పరిజ్ఞాన లేమికి నిదర్శనమని విమర్శించారు. పుట్ట మధును ఓ అపరిచితుడిగా వర్ణిస్తూ, ప్రాంతీయ సమస్యలపై కనీస స్పష్టత లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మండలంలో బీ ఆర్ ఎస్ కార్యాలయం ఏర్పాటు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కావాలంటే మరో పది కార్యాలయాలు కూడా తెరుచుకోవచ్చని స్పష్టం చేశారు. గత బీ ఆర్ ఎస్ పాలనా కాలంలో సాగిన నాసిరకం పనుల వల్లే ఓడేడు వంతెన కుప్పకూలిపోయిందని, దీనిపై ప్రస్తుతం విచారణ కమిటీ దర్యాప్తు సాగుతోందని గుర్తుచేశారు. పదేళ్ల గులాబీ పాలనా కాలంలో దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా నిలబెట్టుకున్నారా అని నిలదీశారు. దళితుడినే ముఖ్యమంత్రిని చేస్తామని నమ్మించి మోసం చేయడంతో పాటు, నాటి ఉప ముఖ్యమంత్రులను రాత్రికి రాత్రే పదవుల నుంచి బర్తరఫ్ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి హామీలు ఏమైపోయాయని ప్రశ్నించారు. మండలంలో విద్యుత్ సరఫరా గురించి మాట్లాడుతూ, నెల రోజుల్లో కేవలం 3 గంటల 51 నిమిషాలు మాత్రమే కరెంటు అంతరాయం ఏర్పడిందని, ఇందుకు సంబంధించిన పక్కా రికార్డులు తమ వద్దే ఉన్నాయని వెల్లడించారు. లైన్‌మెన్, ఏఈ, జే ఎల్ ఎమ్‌ల సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన తెచ్చుకున్నాక మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేత నూనేటి కృష్ణ మాట్లాడుతూ, గత పంచాయతీ ఎన్నికల్లో సుధాటి రవీందర్ రావు సర్పంచ్‌గా పోటీ చేసేటప్పుడు గులాబీ జెండా పట్టేందుకు, కేసీఆర్ , కేటీఆర్ , పుట్ట మధు చిత్రపటాలు ప్రదర్శించేందుకు భయపడి కేవలం స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందగానే బీ ఆర్ ఎస్ గీతాలు పెట్టుకుని సంబరాలు చేసుకున్న ఆయన, ఓట్ల సమయంలో కేసీఆర్ ఫొటో ఎందుకు వేసుకోలేదని ప్రశ్నించారు. గతంలో స్వయంగా మంత్రి శ్రీధర్ బాబును కలిసి సన్మానం చేసిన రవీందర్ రావు, నేడు ఆయనపై విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శాత్రాజుపల్లిలో 2 కోట్ల రూపాయలతో సబ్‌స్టేషన్ మంజూరు చేయించిన విషయాన్ని మరిచిపోయి మాట్లాడటం తగదని హెచ్చరించారు. దొరల పాలన అంటూ వెట్టిచాకిరీ చేయించామంటూ నోరుపారేసుకోవడం సరికాదని, ఉపాధి హామీ నిధుల రాకపై వాస్తవాలు తెలుసుకోకుండా మంత్రి శ్రీధర్ బాబుపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. కరెంటు పోయినప్పుడు సామాన్య ప్రజలు చేసే ఫోన్ కాల్స్‌కు కూడా స్పందించే గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు చారి, తాటిపాముల శంకర్, తూటి రఫీ, కుమార్, రామన్న, చందు, జక్కుల సాయి గౌడ్ తదితరులున్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మద్దిరాల సెప్టెంబర్ 4 ప్రభాత వార్త: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మామిళ్ళ మడవ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల అర్హులైన వారికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హామీలల్లో నూతన రేషన్ కార్డ్స్ ఒకటిఅని అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదలకు నూతన రేషన్ కార్డ్స్ అందించడం జరిగిందని దేశంలోనే ఏ రాష్ట్రంలో ఇవ్వని సన్నబియ్యం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రజాపాలనలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు అందించే రేషన్ బియ్యం దొడ్డు రకం బియ్యం ఇవ్వడంతో వాటిని ప్రజలు తినకుండా కోళ్లకు దానగా ఉపయోగించేవారు అమ్ముకోవడం జరిగిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడంతో ప్రతి నిరుపేద కుటుంబం ఆనందంతో వంట వండుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

శ్రావణమాసంలో భీమేశ్వరుడి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

లక్షలాది మంది భక్తుల ఇష్టదైవ దర్శనం..

రాజన్న ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్న గోపురానికి మొక్కుతున్న భక్తులు.

వేములవాడ ప్రభాత వార్త:



వేములవాడలో శ్రావణమాస భక్తి సందడి నెలకొంది. శ్రావణమాసం సందర్భంగా భీమేశ్వర స్వామి దేవాలయంకు శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భీమన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.భీమన్న దర్శనానికి బారులు తీరిన భక్తులుశ్రావణమాసం శుక్రవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు భీమేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.శ్రావణమాసంలో భీమన్నను దర్శించుకుంటే తమ కోరికలు నెరవేరుతాయని విశ్వసించే భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు తరలివచ్చారు. లక్షలాది మంది భక్తులు శ్రావణమాసంలో భీమన్నను దర్శించుకుంటున్నారు.అభివృద్ధి పనులు జరుగుతున్న గోపురానికి మొక్కుతున్న భక్తులుమరోవైపు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు భక్తుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మాణం జరుగుతున్న గోపురాన్ని చూసిన భక్తులు అక్కడే నిలబడి గోపురానికి మొక్కులు చెల్లించుకుంటూ తమ భక్తిని చాటుకుంటున్నారు.రాజన్న ఆలయం మరింత వైభవంగా రూపుదిద్దుకోవాలని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తయి భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం లభించాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.భక్తితో మార్మోగిన వేములవాడపైవు భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ.. మరోవైపు రాజన్న ఆలయ అభివృద్ధి పనులను ఆసక్తిగా తిలకిస్తున్న భక్తులు.దీంతో వేములవాడలో శ్రావణమాస ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ఓం నమః శివాయ నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగుతుండగా భక్తి, విశ్వాసంతో వేములవాడకు వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆనందంగా తిరుగు ప్రయాణమవుతున్నారు.

మంత్రిగా ఆది శ్రీనివాస్‌కే మెండుగా అవకాశాలు

సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు..

ప్రభుత్వంలో కీలక పాత్రకు రంగం సిద్ధమవుతోందా?

ప్రజలకు నిత్యం అందుబాటులో.. ఫోన్‌లో సమస్య వింటే చాలు..




పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు.వేములవాడ నుంచి రాష్ట్ర కేబినెట్ వరకు..ఆది పేరు చుట్టూ ఆసక్తికర చర్చ..వేములవాడ ప్రభాతవార్త:వేములవాడ రాజకీయాల్లో ఇప్పుడు ఒక అంశం హాట్ టాపిక్‌గా మారింది. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు త్వరలో మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా ఉండటం, ప్రభుత్వ విప్‌గా కీలక బాధ్యతలు నిర్వహించడం, నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండటం ఆయనకు అదనపు బలంగా మారుతున్నాయని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి.సీఎం వద్ద సన్నిహితంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక నేతగా ఎదుగుతున్న ఆది శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉన్న సాన్నిహిత్యం రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ముఖ్యమంత్రి దృష్టిలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారనే అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో ఉంది.ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆది శ్రీనివాస్ మరో అడుగు ముందుకు వేస్తే మంత్రి పదవి దక్కే అవకాశం ఉందనే ఆశాభావం ఆయన అనుచరుల్లో వ్యక్తమవుతోంది.ప్రజల మధ్యే.. ప్రజల కోసమేఆది శ్రీనివాస్ రాజకీయ శైలిలో మరో ప్రత్యేకత ఆయన ప్రజలకు అందుబాటులో ఉండటం. నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు, ఫోన్ ద్వారా సంప్రదించినా స్పందిస్తున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.ప్రజలు తమ సమస్యను చెప్పిన వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించడం ఆయన పని తీరులో ప్రత్యేకతగా మారిందని అనుచరులు అంటున్నారు.ఎమ్మెల్యేను కలవాలంటే రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి లేదు.ఫోన్ చేసినా సమస్య వింటారు అనే అభిప్రాయం నియోజకవర్గ ప్రజల్లో ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టివేములవాడ అంటేనే రాజన్న ఆలయం. ఈ ఆలయ అభివృద్ధి, విస్తరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వం వద్ద నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ నిధులు, అభివృద్ధి పనుల కోసం ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.ఆలయ అభివృద్ధితో పాటు వేములవాడ పట్టణ అభివృద్ధి, రహదారులు, మోలిక వసతులు, విద్య, వైద్యం తదితర అంశాలను కూడా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని చెబుతున్నారు.మంత్రి పదవికి ప్లస్ పాయింట్లు ఇవే..ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కే అవకాశాలపై జరుగుతున్న చర్చకు పలు అంశాలు బలాన్నిస్తున్నాయి.ముఖ్యమంత్రితో సాన్నిహిత్యం ఉండడం,ప్రభుత్వ విప్‌గా కీలక బాధ్యత,వేములవాడ నియోజకవర్గంలో రాజకీయ ప్రాధాన్యత,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకుదనం,రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ,పార్టీ నాయకత్వంతో సమన్వయంఈ అంశాలన్నీ కలిసి వస్తే భవిష్యత్‌లో కేబినెట్‌లో చోటు దక్కే అవకాశాలు ఉన్నాయనే చర్చ కాంగ్రెస్ శ్రేణుల్లో వినిపిస్తోంది.వేములవాడ నుంచి కేబినెట్‌లోకి..?మంత్రి పదవి ఎప్పుడు,ఎవరికి ఇవ్వాలనే నిర్ణయం పూర్తిగా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధిష్ఠానం పరిధిలోని అంశమే. అయినప్పటికీ ఆది శ్రీనివాస్ పేరు మాత్రం ఆశావహుల జాబితాలో ముందుకు వస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది.ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా ప్రభుత్వ వ్యవహారాల్లో చురుకుగా ఉంటున్న ఆయనకు భవిష్యత్‌లో మరింత పెద్ద బాధ్యత అప్పగిస్తే వేములవాడకు కూడా రాజకీయంగా ప్రాధాన్యత పెరుగుతుందని ఆయన అనుచరులు ఆశిస్తున్నారు.విప్ నుంచి మంత్రి వరకు..?ప్రజలకు అందుబాటులో ఉండే తీరు ముఖ్యమంత్రితో సాన్నిహిత్యం, ప్రభుత్వంలో కీలక బాధ్యత,నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఇవన్నీ కలిపి చూస్తే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవిపై ఆశలు పెట్టుకోవడానికి బలమైన కారణాలే ఉన్నాయని ఆయన అనుచరులు చెబుతున్నారు.మరి ఆది శ్రీనివాస్‌కు కేబినెట్ బెర్త్ దక్కుతుందా..?వేములవాడ నుంచి మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేయనున్నారా మంత్రి పదవి కోసం జరుగుతున్న చర్చలు నిజమవుతాయా అన్న సందేహం ప్రజల్లో నెలకొంది.

తెలంగాణ ఆడబిడ్డల ఉసురు రేవంత్ రెడ్డికి తగులుతుంది

1000 రోజుల పరిపాలనలో ఏం సాధించారని సంబరాలు

చేసుకుంటూరని కాంగ్రెస్ ప్రభుత్వను ప్రశ్నించిన సుంకె రవిశంకర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో మోసాలతో, అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మేరకు చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండల కేంద్రంలో మాజీ సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇన్చార్జి ఇంచార్జి పన్యాల భూపతిరెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ,రోడ్డుపై బైఠాయింపు, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద, మహిళలు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో వంటావార్పు నిర్వహించిన అనంతరం సుంకె రవిశంకర్ మాట్లాడుతూ,మహిళలకు ..2,500, తులం బంగారం, స్కూటీలు ఇస్తామన్న హామీలు నెరవేర్చకుండా గత 1000 రోజులుగా ఆడబిడ్డలకు దోఖా ఇస్తున్న కాంగ్రెస్ దగా పాలనను ఎండగట్టారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, కేసీఆర్ గారి పాలనలో మహిళాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిండని అన్నారు.ఎన్నికల హామీల అమలును డిమాండ్ చేశారు.

అసెంబ్లీలో అసైన్డ్ రైతుల హక్కులపై గళమెత్తాలి

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వినతి

కమలాపూర్: ప్రభాత వార్త



వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అసైన్డ్ రైతులకు పూర్తి హక్కులు కల్పించే అంశాన్ని ప్రస్తావించాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది కలకోటి మహేందర్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన వంటా వార్పు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. 2022లో వరంగల్ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రైతు గర్జన సభలో రాహుల్ గాంధీ సమక్షంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే అసైన్డ్ రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టారని, కానీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు కావస్తున్నా ఆ హామీని గాలికి వదిలేశారని విమర్శించారు.ఈ నెల 7వ తేదీ నుంచి జరగనున్న వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో అసైన్డ్ రైతుల సమస్యను లేవనెత్తి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన 22.4 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పీఓటీ జాబితా నుండి తొలగించి పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుల్ల శ్రీనివాస్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్, న్యాయవాది పుల్ల రాజ్ కుమార్, పుల్ల హేమంత్ కుమార్, పుల్ల శ్రీకాంత్, మాట్ల మురళి, మాట్ల శ్రీధర్, మాట్ల దినేష్, మాట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే బి ఆర్ ఎస్ ధర్నాలు

జిల్లా ప్రధాన కార్యదర్శి.

వీణవంక, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారంటీలను అమలు చేయలేదంటూ,బిఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ధర్నాలు తమ రాజకీయ ఉనికి కోసమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణ అన్నారు.శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో విలేకర్ల తో ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 95 మంది శాతం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చూపిందన్నారు.త్వరలోనే గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాను విడుదల చేస్తామన్నారు. పేదలకు సన్నబియ్యం, 200యూనిట్లఉచిత విద్యుత్,మహిళలకు ఉచితబస్ ప్రయాణం అమలవు తుంటే బిఆర్ఎస్ జీర్ణించులేకపోతుందని మండిపడ్డారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కమలాపూర్: ప్రభాత వార్త.



మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి. పాఠశాలలు, గ్రామాల్లో చిన్నారులు, పెద్దలు భక్తి శ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు.వలు పాఠశాలల్లో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. "చిన్నికృష్ణుడి వేషంలో చిన్నారులు.. సంప్రదాయానికి ప్రతి రూపాలుగా విద్యార్థులు" అన్నట్లుగా వారి అభి నయం ఆహ్లాదాన్ని పంచింది. ఉపాధ్యాయులు పిల్లలకు కృష్ణాష్టమి విశిష్టతను, భగవద్గీత సారాన్ని వివరిస్తూ భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేశారు.గూడూరు గ్రామంలోనూ వేడుకలు ఘనంగా జరిగాయి.వలు చోట్ల పిల్లలు కృష్ణాష్టమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని వేషధారణలతో అలరించారు.అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టిని ఏర్పాటుచేసి కొట్టి సంబరాలు జరుపుకున్నారు.భక్తి, సంప్రదాయం, ఆనందం కలగలిసిన ఈవేడుకలు గ్రామాల్లో సందడి వాతావరణాన్ని నింపాయి.

శీకృష్ణాష్టమి వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి ఉపాలయాల్లో శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.పూజల అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో సందడి చేశారు.

నారాయణపూర్ ప్రజల కంటతడి ఒకవైపు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబరాలు మరోవైపు..

తాజా మాజీ సర్పంచుల రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం జాక్ రాష్ట్ర అధ్యక్షులు అక్కేన పల్లి కరుణాకర్ మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తామని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చి 34 నెలలు గడిచినా నేటికీ పరిష్కారం చూపలేదని అన్నారు.హామీ అమలు కోసం ఎమ్మెల్యేను కలిసి అలసిపోయిన గ్రామ ప్రజలు, చివరకు చిన్నారులు, మహిళలు, వృద్ధులతో కలిసి ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ 30 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని తెలిపారు.ఒకవైపు ప్రజలు



న్యాయం కోసం దీక్షలు చేస్తుంటే.. మరోవైపు పాలన 1000 రోజుల సంబరాల్లో డ్యాన్సులు, పటాకాలతో ఉత్సవాలు జరుపుకోవడం అత్యంత బాధాకరమని కరుణాకర్ అన్నారు.కనీసం దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం ప్రజల పట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనమని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించాలి. ప్రజల సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలి.లేనిపక్షంలో నారాయణపూర్ ప్రజల న్యాయమైన పోరాటానికి తాజా మాజీ సర్పంచుల జేఏసీ పూర్తి మద్దతుగా నిలిచి, ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అక్కెనపెల్లి కరుణాకర్ స్పష్టం చేశారు.

రెచ్చిపోయిన ఇసుక దొంగలు

పల్లె దవాఖాన స్థలంలో అర్ధరాత్రి ఇసుక చోరీ నిలిచిన పనులు...

ఖాళీ అవుతున్న ఇసుక

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న పల్లె దవాఖాన ఆవరణలో భారీగా ఇసుక చోరీకి గురైంది. సాంకేతిక కారణాలతో భవన నిర్మాణం తాత్కాలికంగా నిలిచిపోవడాన్ని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు, అర్ధరాత్రి వేళ యథేచ్ఛగా ఇసుకను తరలించుకుపోయారు. అనుమతితో నిల్వ:డిసెంబర్ 2023లో తహసీల్దార్ ముందస్తు అనుమతితో దవాఖాన నిర్మాణ పనుల కోసం రైతు వేదిక ప్రాంగణంలో దాదాపు 30 ట్రిప్పుల ఇసుకను కాంట్రాక్టర్ వంగపల్లి మల్లేశం నిల్వ చేశారు. నిలిచిపోయిన పనులు: భవన నిర్మాణం స్లాబ్ స్థాయి వరకు పూర్తయ్యాక, శాఖాపరమైన సాంకేతిక కారణాల వల్ల పనులు ఆగిపోవడంతో మెటీరియల్ అక్కడే ఉండిపోయింది. అర్ధరాత్రి దొంగతనం:ఆగస్టు 30న అర్ధరాత్రి 11:00 నుండి 1:00 గంటల మధ్య



అక్రమార్కులు ట్రాక్టర్ల ద్వారా సుమారు 8 ట్రిప్పుల ఇసుకను చోరీ చేశారు.అధికారుల పరిశీలన - పోలీసులకు ఫిర్యాదు:ఈ అక్రమ తరలింపుపై వార్డు సభ్యుడు పెద్దపల్లి మనోజ్ వెంటనే తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) బాలు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. అనంతరం కాంట్రాక్టర్ మల్లేశం వేములవాడ రూరల్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తిని కాజేసిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ పోలీసులను కోరారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు

చందుర్తిలో వంట వార్పు

చందుర్తి, సెప్టెంబర్04: ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు .శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన వంటావార్పు నిరసన కార్యక్రమానికి చలిమెడ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు.420 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి .... అధికారంలోకి వచ్చాక రైతులను,బడుగు బలహీన వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు.అబద్ధపు హామీలతో వృద్ధులకు రూ,4 వేలు,వికలాంగులకు రూ,6వేలు,మహిళలకు రూ,2500,తులం బంగారం పథకాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ దౌర్భాగ్య పాలనపై నిలదీయాలన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధు,రైతు బీమా,24 గంటల ఉచిత కరెంటు, తాగునీరు అందించి దేశానికే రోల్ మాడల్ గా నిల్చారని,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బీమాను గంగలో కలిపారని పేర్కొన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలనలో సాగురంగం సంక్షోభంలో పడిందని రైతుబంధు కోత విధించి కొంతమంది రైతులకి అందజేశారని వివరించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు



మోయడం తప్ప... పనులు చేసింది శూన్యమని ధ్వజమెత్తారు. రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ పాలన రానుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, చందుర్తి మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, రుద్రంగి అధ్యక్షుడు దయ్యాల కమలాకర్,కోనరావుపేట అధ్యక్షుడు దేవయ్య, గోస్కుల రవి,ప్యాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్,జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్లు పొన్నాల శ్రీనివాసరావు, ఆకుల దేవరాజం,ఆకుల గంగారం,రామతీర్థపు రాజు,ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్,ఏనుగుల శ్రీనివాస్, నాయకులు బత్తుల కమలాకర్. దుమ్ము అంజయ్య. అన్ని గ్రామాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, అన్ని విభాగాల నాయకులు, ప్రజలు,రైతులు. చార్వాక సంస్థవృద్ధులు పాల్గొన్నారు.

ఎడమ కాల్వ రాజవరం మేజర్ కు గండి . సాగర్ జలాలు వృథా

హాలియా ప్రభాతవార్త సెప్టెంబర్ 4

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని రాజవరం మేజర్ కాలువకు అల్వాల సమీపంలో శుక్రవారం ఉదయం భారీ గండి పడటంతో సాగర్ జలాలు వృథాగా పోతున్నాయి. చెరువులు, కుంటలు నింపే ఉద్దేశంతో విడుదల చేసిన నీరు కాలువకు గండి పడటంతో పంట పొలాల వైపు వృథాగా ప్రవహిస్తోంది. సాగర్ జలాలపై ఆధారపడుతున్న రైతులకు నీటి కొరత ఏర్పడే పరిస్థితుల్లో కాల్వకు గండి పడటంతో విలువైన నీరు వృథా కావడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజవరం మేజర్ కాలువకు పడిన గండిని అధికారులు వెంటనే పరిశీలించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కాలువల పర్యవేక్షణను పెంచి, భవిష్యత్తులో ఇలాంటి గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.

త్రిపురారం, సెప్టెంబర్ 4. ప్రభాతవార్త:

శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మండలంలోని బాబు సాయి పేట గ్రామంలో పురాతన ఆలయం లో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మువ్వ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో సంప్రదాయపద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు.ఉట్టి కొట్టేందుకు యువకులు పోటీపడి తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమానికి యాదవ సోదరులతో పాటు గ్రామస్తులందరూ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు వేశాదారణ లతో పాటు ఆకర్షణీయమైన అలంకరణలతో చూ పరు లను ఆకట్టుకున్నారు. గ్రామాలలో



పండుగ వాతావరణం నెలకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

ఉత్తమ ఉపాధ్యాయులు గా ఇద్దరి ఎంపిక

వీణవంక, ప్రభాత వార్త:





వీణవంక మండలము చల్లూరు ఎంపీపీఎస్ లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న గోలి వసుమతి,అదే విధంగా మండలము లోని మోడల్ స్కూల్ తెలుగు (ఎస్ జి టి) ఉపాధ్యాయుని గా పని చేస్తున్న కందుగుల రవీ లు శుక్రవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు మండల విద్యాధికారి శుక్రం తెలిపారు. విద్యారు ల నమోదు శాతం , నైపుణ్యతల పెంపుకు కృషి చేసినందుకు ఎంపిక చేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్నీ పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకొనున్నట్లు తెలిపారు.ఎంపికైన ఉపాధ్యాయులు జిల్లా, మ మండల విద్యాధికారులతో ఉపాధ్యా సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నిరంతరం ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిశుభ్రంగా గ్రామాన్ని ఉంచేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు దోమల ఫాగింగ్ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలలో నీరు విలువ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధం పై ప్రజలు అవగాహనతో వ్యవహరిస్తే దోమల వ్యాప్తిని మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ తెలిపారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్‌పల్లి మండలం లోని విలాసాగర్ గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య హాజరై గుమ్మడికాయ కొట్టి కృష్ణాష్టమి వేడుకలను ప్రారంభించారు. తదనంతరం యువత ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి ఉపాలయాల్లో శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. పూజల అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో సందడి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

